వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 27 ఆగస్టు 2022

ఆర్బీకేల ద్వారా రైతులకు వ్యవసాయ సేవలు : ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త:

పెద్దచెప్పలి రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అందులో భాగంగా ఆయ న మాట్లాడుతూ వ్యవసాయ సేవలు అన్ని గ్రామ స్థాయిలోనే రైతులకు అందించాలనే ఉద్దేశంతోనే మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిందని గ్రామ రైతులందరూ ఆర్బీకే సేవలను వినియోగించుకో వాలని కోరారు. గ్రామ రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులను అందజేశారు. అలాగే రైతులందరూ తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకోవాలని వాటి ఆధారంగానే ఎరువులు వాడుకోవాలన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, మండల వ్యవసాయాధికారి సరస్వతి మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు కచ్చితంగా పంట నమోదు చేయించుకోవాలని తద్వారా వ్యవసాయ పథకాలైన రైతు భరోసా, పెట్టుబడి రాయితీ, పంటల బీమా, సున్నా వడ్డీలకు అర్హులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, నగర వైస్ ఛైర్మన్‌లు సాదిక్, శ్రీనివాసరెడ్డి, ఆర్‌వీఎస్ఆర్ జడ్పీటీసీ సుమిత్ర రాజశేఖర్‌రెడ్డి, మండల నాయకులు, వ్యవసాయశాఖ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 7వ వార్డు రెడ్డప్పనాయుడుకాలనీలో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వార్డులోని ప్రతి ఇంటికి వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికి నవరత్నాల పథకం కింద సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమకోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. గడప గడప కార్యక్రమం వల్ల నేరుగా ప్రజాసమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాసమస్యలను అధికారులతో చర్చించి అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, వైస్ ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి, డిఈ శిరీష, కౌన్సిలర్లు ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, మేస్త్రీ శ్రీనివాసులు, డిస్ రామక్రిష్ణారెడ్డి, శారదారెడ్డి, రాజేష్, భానుప్రకాష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు నష్టపోకుండా న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

రైతులు లాభాల బాటలలో నడిచేలా సేవలందించాలి

కలెక్టర్ విజయ్‌రామరాజు, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాధరెడ్డి

కడప, ఆగస్టు 26 ప్రభాతవార్త :

"రైతు బాగుంటేనే.. సమాజం సుభిక్షంగా ఉంటుంది" రైతులు ఎక్కడా నష్టపోకుండా న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని.. కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలక్టరేట్లోని స్పందన హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం ఆ సంఘం జిల్లా ఛైర్మన్ పి.శివప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ విజయ్ రామ రాజుతోపాటు జెడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ హాజరయ్యారు. కలెక్టర్ వి.విజయ్ రామ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృతమైన సేవలు అందివ్వడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో అన్ని పంటలు కలిపి 80,298 హెక్టార్లకు పైగా పంట విస్తీర్ణం సాగులో ఉండగా 70,599 హెక్టార్లు ఈ. క్రాప్ బుకింగ్ నమోదు చేయడమైనదన్నారు. అందుకు సంబంధించి అన్ని రకాల పంటల సాగుకు అవసరమైన 18,740 క్వింటాళ్ల విత్తనాలను ప్రణాళిక ప్రకారం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆ దిశగా గ్రామ సచివాలయాల పరిధిలోని ఆర్బికేలలో 387 పొలంబడి యూనిట్ల ద్వారా రైతులకు వ్యవసాయ అధికారులు, సహాయకులు అన్నిరకాల సలహాలు, సూచనలు, శిక్షణలు విస్తృత స్థాయిలో అందివ్వడం జరుగుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో రైతులకు బ్యాంకింగ్ సేవలను సులభతరం చేసేందుకు 432 ఆర్బికేల పరిధిలో బ్యాంకు కరస్పాండెంట్లు సేవలందిస్తున్నారన్నారు. ఇకమీదట బ్యాంకింగ్ కరస్పాండెంట్ల ద్వారా.. గ్రామాల్లో పిఓఎస్ మెషీన్ల ద్వారా లావాదేవీలు జరిపేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్ కు గాను రూ. 2679.69 కోట్ల పంట రుణ లక్ష్యం కాగా రూ.1925.70 రుణాలను మంజూరు చేయడం జరిగిందని, టర్మ్ లోన్ విషయంలో రూ.942.87 కోట్ల రుణ లక్ష్యానికి గాను.. రూ.508.90ల రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. పంటల భీమా మంజూరుకు సంబంధించి 2021 ఖరీఫ్ పంటలకు సంబంధించి 90,553 మంది రైతులకు రూ. 285.713ల కోట్లు మంజూరు చేయడమైనదన్నారు. రైతులకు ఏ మాత్రం నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. పంట సాగుబడిలో విత్తనం మొదలు దిగుబడి వరకు అన్ని దశల్లో క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ జరగాలన్నారు. వ్యవసాయ రికార్డుల విషయంలో తేడాలు వస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ సందర్భంగా జెడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ లో పంటల సాగుకు అవసరమైన సాగునీటి వనరులు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పుష్కలంగా ఉన్నాయన్నారు. అన్ని రకాల పంటలకు సంబంధించి ఎరువులను, పురుగు మందులు కూడా అన్ని ఆర్బికేలలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రభుత్వ సేవల గురించి ప్రస్తావిస్తూ.. జిల్లాలో ఉద్యాన పంటలకు అమితమైన ఆదరణ లభిస్తోందని, ఆ దిశగా సంబంధిత శాఖల ద్వారా ప్రభుత్వం రైతులకు మరింత ప్రోత్సాహకాలను, రాయితీలను (మిగతా IIవ పేజీలో)

ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

అర్బన్ హెల్త్‌సెంటర్లను ప్రారంభించండి : సమీక్షలో జిల్లా కలెక్టర్ పిఎస్.గిరీష

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :

పేదల ఇండ్ల నిర్మాణాల్లో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. శుక్రవారం మదనపల్లె సబ కలెక్టర్ కార్యాలయంలో జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణాల పురోగతితో ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సొంత ఇల్లులేని వారికి ప్రభుత్వం అందించిన స్థలాల్లో త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రారంభం కాని ఇండ్లను వెంటనే మొదలు పెట్టాలన్నారు. లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నవరత్నాలు, పేదలందరికి ఇంటినిర్మాణం కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. లేవుట్‌లో ఇంటిపట్టాలు, ఈకేవైసి, ఇండ్లు మంజూరు కానివారి జాబితా వివరాలను రిపోర్టు రూపంలో తెలియజేయాలన్నారు. పట్టణంలో 8628ప్లాట్లులో 4067మంది లబ్దిదారులకు మంజూరు అయ్యాయన్నారు. బేస్‌మెంట్లు స్థాయిలో ఉన్న గృహలను పూర్తి చేయాలన్నారు. ఇంటి నిర్మాణం చేపట్టేవారికి రూ.35వేలు రుణం అందించాలన్నారు. లేవట్లలో విద్యుత్, నీటిసౌకర్యం కల్పించాలన్నారు. నిర్మాణాలకు అవసరమైన సిమెంటు, ఇసుక, స్టీలు ఎప్పటికప్పుడే సరఫరా చేయాలన్నారు. నిత్యం ఇండ్లనిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఉన్న భూసేకరణ స్థలాన్ని సందర్శించారు.

అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రారంభించండి : కలెక్టర్

మున్సిపాలిటి పరిధిలో అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ గిరీషా మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ స్థలాన్ని గుర్తించిన ప్రదేశంలోనే నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి, మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, హౌసింగ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి ప్రభుత్వంలో రౌడీమూకలు పెరిగిపోతున్నారు

కడప వైద్య విభాగం, ఆగస్టు 26, ప్రభాతవార్త:

జగన్‌రెడ్డి ప్రభుత్వంలో రౌడీ మూకలు పెరిగిపోతున్నారని ఉమ్మడి కడప జిల్లా సమన్వయకర్త సోమిరెడ్డి చంద్రమోహన్, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డిలు అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఉమ్మడి కడప జిల్లా నేతలతో వారు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కుప్పంలో ఉచిత అన్నదానం చేస్తున్న అన్నా క్యాంటీన్ పగలగొట్టడం దారుణమన్నారు. ప్రతిపక్ష నాయకుడికి ప్రాణహాని ఉందని ఎన్ఎస్‌జీ గుర్తించిందన్నారు. శాంతికి మారు పేరైన ఏపీని బీహార్‌లా తయారు చేస్తున్నారన్నారు. రాయలసీమ రైతుల గొంతు కోస్తున్నారని పులివెందుల రైతుల డ్రిప్ పరికరాలకు ప్రత్యేకంగా జీవో తెచ్చారన్నారు. సొంత నియోజకవర్గం పులివెందులలో ఒక్క రైతుకు డ్రిప్ పరికరాలు ఇవ్వలేదన్నారు. రైతు భరోసా కేంద్రాలు కాదు రైతు భక్షక కేంద్రాలుగా మారుతున్నాయని మండిపడ్డారు. ఇసుక, మద్యం పేరుతో హోల్‌సేల్ వ్యాపారం చేస్తున్నారన్నారు. త్వరలో కడప జిల్లాలో మినీ మహానాడు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ అధ్యక్షుడు లింగారెడ్డి, ఎమ్మెల్సీలు బిటెక్ రవి, శివనాథ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కడప ఇన్చార్జిలు ప్రవీణ్ రెడ్డి, భూపేష్ రెడ్డి, అమీర్ బాబు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కాశిభట్ల సాయినాథ్‌శర్మ, జంబాపురం రమణా రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు హరిప్రసాద్, ముక్తియార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర బృంధం వస్తోందన్న సమాచారంతో జెసిబిలతో ఉపాధి హామీ పనులు

- చేయని పనులకు బిల్లులు చేశారో ఆ సార్లకే తెలియాలి

- జిల్లా కలెక్టర్ గారు విచారణ చేయరు

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:

అడిగేవారు లేరు, అడిగినా చెప్పే వారు ఉండరు. పనిచేయక పోయిన బిల్లులు చేస్తారా? చేయని పనులకు ఎలా నిధులు మళ్లిస్తారు. కడప జిల్లా పోరుమామిళ్ళ, కాశినాయన మండలాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో జరుగుతున్నదేమిటి, ఇంట్లో ఉన్న సరే కూలీ డబ్బులు ఎలా చేస్తారు? సర్కార్ నిధులు మాయం చేస్తున్న ఘనలెవ్వరు? అన్నదానిపై ప్రత్యేక కథనం.

దారిద్ర్యరేఖకు దిగువనున్న పేద కుటుంబాలలోని ప్రజల ముఖాల్లో చిరునవ్వులు పూయించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేస్తోంది. అయితే పోరుమామిళ్ళ, కాశినాయన మండలాల్లో ఉపాధి హామీ పథకం పనులలో అక్రమాల జోరు కొనసాగుతోంది. చేయని పనులకు బిల్లులు చెల్లిస్తున్నారు. నకిలీ అర్హుల జాబితాలో వారి పేరిట నిధులు కొల్లగొడుతున్నారు. అరకొరగా పనులు చేసి పూర్తి స్థాయిలో పనులు చేసినట్లు లక్షల రూపాయలు దారి మళ్లిస్తున్నారు. పోరుమామిళ్ళ మండలంలోని నాగుల కుంట్ల, సంచర్ల, రామేశ్వరం, అక్కలరెడ్డిపల్లి, టేకూరుపేట, రాజా సాహెబ్‌పేట, యరసాల, కాశినాయన మండలంలోని గొంటువారిపల్లి , గంగనపల్లి, ఉప్పలూరు, వరికుంట్ల, కత్తెరగుండ్ల, రాంపాడు ప్రాంతాల్లో ఉపాధి పనులలో అవకతవకలు జరిగినట్లు సమాచారం. (మిగతా IIవ పేజీలో)

ప్రతి పేదవారికి సంక్షేమ ఫథకాలు అందివ్వడమే ప్రభుత్వం లక్ష్యం

ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

కడప, ఆగస్టు 26 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హత మేరకు ప్రతి పేదవాడికి సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అన్నారు. శుక్రవారం నగరంలోని 24 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ మేసా ప్రమీల రాణి, ఇంచార్జి మేసా ప్రసాద్ ఆధ్వర్యంలో రాజా రెడ్డి వీధి, సీయోన్ పురం ప్రాంతాల్లో 29 వ రోజున "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషాకు స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలు, సేవలు పట్ల లబ్దిదారుల మనోగతాన్ని తెలుసుకుంటూ ముందుకు సాగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించారు., రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. ప్రజలు ఏ మాత్రం ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని ప్రశంసించారు. అమ్మఒడి, వైయస్సార్ పింఛన్ కానుక, వైయస్సార్ చేయూత వైయస్సార్ ఆసరా, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, వాహనమిత్ర వైయస్సార్ వసది దీవెన, వైయస్సార్ విద్య దీవెన, పేదలందరికి ఇల్లు వంటి సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తూ గడపగడపకు ఆయన పర్యటన సాగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో కుల, మత, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. గడచిన 3 సంవత్సరాల కాలంలో అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి గర్వంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ 95 శాతం పూర్తిచేయడం జరిగిందని అన్నారు. అవ్వ తాతలు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల 1వ తేదీన సూర్యోదయం కాకమునుపే తలుపు తట్టి అవ్వ తాతలకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటు 24 వ డివిజన్ కార్పొరేటర్ మేసా ప్రమీల రాణి, ఇంచార్జి మేసా ప్రసాద్, వైఎస్ఆర్సిపి నాయకులు మహమ్మద్ బాషా, అఫ్జల్ ఖాన్, కాల్ టాక్స్ ఆఫీసుల్లా, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్‌లు, డైరెక్టర్స్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవేపై రైతులతో జెసి చర్చలు

జాయింట్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఎంపిడిఒ

నందలూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని నేషనల్ హైవే భూమిని కోల్పోతున్న రైతులతో అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ అన్మారి, రాజంపేట ఆర్‌డిఒ కోదండరామిరెడ్డిలు శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందరర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ హైవేరోడ్డు కోసం ల్యాండ్ ఇచ్చే రైతులకు ప్రస్తుతం ఉన్నటువంటి రేటు ఇచ్చి 4 శాతం వడ్డీ ఇస్తామని ఆమె అన్నారు. డికెటి, పట్టా భూములకు ఒకేరేటు ఇస్తామన్నారు. భూములకు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో వ్యాల్యుయేషన్ బట్టి దానికి రెట్టింపు ఇస్తామన్నారు. ప్రస్తుతం ఎకరా 3,24,847 రూపాయలు ఉండగా దానికి రెట్టింపు 6,49,695 రూపాయలు ఇస్తున్నామన్నారు. మామిడిచెట్లు, నివాస స్థలాలకు ఇతర రేటు పెడతామని ఆమె అన్నారు. దీనిపై రైతులను ఆమె వివరణ కోరగా వారు ప్రస్తుతం ఈ ప్రాంతంలో సెంటు భూమి విలువ 3 లక్షల రూపాయలు ఉందని దానిని మీరు ఒక ఎకరాకు 6.49 లక్షలు ఇస్తామనడం ఎంతవరకు న్యాయమని వారు జాయింట్ కలెక్టర్‌కు విన్నవించారు. రైతుల పొట్ట కొడుతున్నారని ఆవేదన చెందారు. తమకు గిట్టుబాటు ధర కల్పించాలని లేదంటే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. ఇందుకు జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంతకంటే ఎక్కువ మొత్తం మీకు కావాలంటే కలెక్టర్‌కు అర్జీ సమర్పించాలని ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల ప్రకారం మీతో చర్చించడానికి వచ్చానని, ఇది తనచేతిలో లేదని పై అధికారుల దృష్టికి తీసుకెళతానని ఆమె అన్నారు. అనంతరం ఆమె (మిగతా IIవ పేజీలో)

అందరికీ అందుబాటులో సహకార బ్యాంకులు

రుణ పరిమితి పెంచడమే ప్రధాన లక్ష్యం

రాష్ట్ర ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ

ప్రొద్దుటూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సహకార బ్యాంకుల ద్వారా రుణాలు అందించి రుణ పరిమితిని పెంచడమే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రెడ్డి వెల్లడించారు శుక్రవారం స్థానిక డిసిసి బ్యాంకు ఆవరణలో ఆటో యజమానులకు 50 వేల చొప్పున 13 మందికి మూడు డ్వాక్రా గ్రూపు మహిళల రుణాలకు సంబంధించిన చెక్కులను ఆమె పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ప్రతి ఒక్కరికి సహకార బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు అందించాలనే లక్ష్యంగా ఆప్కాబ్ పనిచేస్తుందన్నారు. సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు చేపట్టామన్నారు. గతంలో కడప జిల్లా సహకార బ్యాంకులు ద్వారా 1256 కోట్లు వ్యాపారం జరిగితే తాను ఆప్కాబ్ చైర్ పర్సన్ గా వచ్చిన సంవత్సరానికే 2320 కోట్లు వ్యాపారం చేశామన్నారు ఉమ్మడి జిల్లాలో సహకార బ్యాంకుల సభ్యులు మొత్తం 5 లక్షల 60వేల మంది ఉన్నారన్నారు అందులో గతంలో 1,60 వేల మందిక సభ్యులకు రుణాలు అందజేయగా తాను చైర్ పర్సన్ గా ఇప్పటివరకు 2 లక్షల 45 వేల మంది సభ్యులకు (మిగతా IIవ పేజీలో)

విద్యార్థులు ఇష్టపడి చదవాలి : అన్నమయ్య జిల్లా డిఈవో

బహుమతులు అందజేస్తున్న డిఈవో రాఘవరెడ్డి,

రామాపురం, ఆగస్టు 26ప్రభాతవార్త:

విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ఇష్టపడి చదవాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండవాండ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం 2021-22 విద్యా సంవత్సరాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు ఈశ్వర్‌రెడ్డి బహుమతిగా నగదును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నేడు విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు చక్కటి వాతావరణంలో చదువులు కొనసాగించవచ్చన్నారు. తమ సొంత గ్రామంలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహంగా ప్రతి ఏడాది విశ్రాంత అధ్యాపకులు ఈశ్వర్‌రెడ్డి నగదు అందజేయడం అభినందనీయమన్నారు. మారుమూల గ్రామంలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభను చాటుకున్న విద్యార్థులను ఆయన అభినందించారు. నేడు కార్పొరేటర్ విద్యా సంస్థలు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్నాయని విద్యార్థులందరూ తగ్గట్టుగా ఫలితాలు సాధిస్తున్నారని అభినందించారు. అనంతరం 2020-21 సంవత్సరంలో తమ ఫలితాలు సాధించిన కీర్తి భార్గవి భారతీలకు మొదటి బహుమతిగా 5000 రూపాయలు, రెండవ బహుమతిగా 3000 రూపాయలు, మూడవ బహుమతిగా 2000 రూపాయలు, 2021-22 విద్యా సంవత్సరంలో మొదటి బహుమతిగా సురేంద్రకుమార్, ద్వితీయ బహుమతి శివమ్మ, తృతీయ బహుమతిగా సాహిల్‌లకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామకృష్ణుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షామీర్, ఉపాధ్యాయులు పిచ్చిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కొనసాగుతున్న కమీషన్ల పర్వం

- మంగంపేట భూ పరిహారంలో కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు కమీషన్లు అందుతున్నాయని ఆరోపణలు

- ఇబ్బందులు పడుతున్న పేద రైతులు

ఓబులవారిపల్లె, ఆగస్టు 26, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ సంస్థకు మరియు గనుల నుంచి వెలికితీసే వేస్ట్ డంపింగ్ చేసేందుకు మంగంపేట తదితర ప్రాంతాల రైతుల నుంచి భూములు కొనుగోలు చేస్తుంది. ఈ పరంపరలో రెవెన్యూ అధికారులు కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు కమీషన్ల పర్వం కొనసాగిస్తున్నారు. భూముల పరిహారం విషయంలో గతంలో కొందరు అధికారులు, ఒక వీఆర్వో నిర్వాకంతో పేద, ధనిక అనే తేడా లేకుండా 10 సెంట్లు భూమి ఉన్న, 10 ఎకరాలు ఉన్నా అందరికీ ఒకే పద్ధతంటూ 10 నుంచి 20% కమీషన్లు తీసుకొని అధికారులకు ఇవ్వాలని రైతులతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని కమీషన్లు దండుకున్న సంఘటనలు చాలానే ఉన్నాయి. అయితే రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఓ డిప్యూటీ తహసీల్దారు చాపకింద నీరులా పనులు సాగిస్తూ భూముల పరిహారం విషయంలో తెలివితేటలు ప్రదర్శిస్తూ అందరికి సుపరిచితుడిగా ఉంటూ అతిథి మర్యాదలు చేస్తూ రైతులతో ఒప్పందాలు కుదుర్చుకొని అందులో ఓ బిగ్‌బాస్‌తో కమీషన్ల వ్యవహారాన్ని ఇక్కడ చెక్‌లు సిద్ధం కాగానే వారి ఒప్పందం ఎకరా మేరకు 10 నుంచి 20% కమీషన్ల రూపంలో నగదు కానీ, ఫోన్ పే ద్వారా అకౌంట్‌లో వేయాలని ఒప్పందాలు చేసుకుంటున్నారనే విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో విషయాలు 3వ కంటికి తెలియకుండా రహస్యంగా గ్రూపులో ఉన్న ఓ వ్యక్తి ద్వారా పూర్తి సమాచారం అందుకొని అతని ద్వారానే కమీషన్ల రూపంలో ముడుపులు దండుకుంటారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో ఓ రజకురాలు 40 సెంట్ల భూమి కొంటే ఆమె వద్ద నుంచి రూ.40వేలు ఇచ్చేంత వరకు ఆ అధికారి చెక్కులు సిద్ధం చేయలేదని ఆరోపించారు. ఇటీవల కాలంలో మంగంపేట సర్వే నెంబర్ 8లో కాపుపల్లె కాత్రేవుడు స్మశానం తదితర గ్రామస్థులు వినియోగాలకు ఉపయోగించుకుంటూ కోర్టులో కూడా ఈ సర్వే నెంబరు భూమి వేసి గ్రామస్థులకు ఈ భూమికి సంబంధించిన ప్రత్యామ్నాయంగా మరో చోట భూమిని ఇవ్వాలనే ఉద్దేశంతో గ్రామస్థులు కోర్టును ఆశ్రయించడం జరిగిందని ప్రజలు తెలుపుతున్నారు. అయితే అధికారులు వీటిని లెక్కచేయకుండా అధికారికంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొంత సర్వే నెంబర్ 8కి చెందిన భూమిలో దళితులకు పంపిణీ చేశారు. ఈ మధ్య కాలంలో సబ్ కలెక్టర్ అదే సర్వే నెంబర్‌లో 27 ఎకరాల భూమిని సంబంధిత రైతులకు అవార్డు పాస్ చేసి బదిలీపై వెళ్లారని ఆ తరువాత (మిగతా IIవ పేజీలో)

ఇచ్చిన హామీలను అమలు చేయడమే నా ధ్యేయం : కొరముట్ల

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఇటీవల ఎమ్మెల్యే కొరముట్ల మార్నింగ్‌వాక్ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకే మార్నింగ్‌వాక్ కార్యక్రమాన్ని నిర్వహించామని, అందులో భాగంగా విజయవంతంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టినట్లు రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రంగనాయకులపేటలో 20 లక్షలతో సిమెంటురోడ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేస్తూ పట్టణంలోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సిమెంటు రోడ్లను నిర్మిస్తున్నామని అన్నారు. అదేవిధంగా మొదటగా ఈ ప్రాంతం నందు సిమెంటు రోడ్లకు భూమిపూజ చేస్తున్నామని, మరో ప్రాంతంలో త్వరలోనే భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించి మార్నింగ్‌వాక్ నందు ఇచ్చిన హామీలను ప్రజల చెంతనే (మిగతా IIవ పేజీలో)

బాధ్యతగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయండి : రమేష్ కుమార్ రెడ్డి



రాయచోటి రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త :

బాధ్యతగా పనిచేసి రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రమేష్ కుమార్ రెడ్డి తెలుగు మహిళా అధ్యక్షురాలు నాగవేణికి సూచించారు. శుక్రవారం ఆమె పార్టీ కార్యాలయంలో రమేష్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి తన నియామకానికి సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు పర్యవేక్షణలో రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల వ్యాప్తంగా పార్టీ విభాగాలు నియామ కాలు చేపట్టడం జరిగిందన్నారు. పార్టీ నియమించిన వారంతా ఆయా ప్రాంతాలలో ఆయా విభాగాలలో బాధ్యతగా పనిచేసి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా పార్టీ అభ్యర్థుల విజయానికి పాటుపడాలని సూచించారు. ప్రధానంగా వైసిపి ప్రభుత్వం చేపడుతున్న అవినీతి, అరాచకాలను,వైఫల్యాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి 2024 లో పార్టీ విజయానికి మీ వంతుగా పనిచేయాలన్నారు. నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురా లుగా నియమించబడ్డ గుడి నాగవేణి భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాయచోటి మండల శాఖ టిడిపి అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, సంబేపల్లి మండల అధ్యక్షులు చిన్న రెడ్డయ్య యాదవ్, ఎమ్మాడపల్లె సర్పంచ్ పల్లపు వాసు,మాజీ సర్పంచ్ బసయ్య, గాలివీడు మండల అధ్యక్షులు సత్యారెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

త్వరగా వెలిగల్లు ప్రధాన కుడి కాలువ పనులు పూర్తి చేస్తాం

- ఇరిగేషన్ ఈఈ మధుసూదన్ రెడ్డి

వార్త IV వ పేజీలో

త్వరితగతిన అధికారులు పంట నమోదు పూర్తి చేయాలి

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

కడప, ఆగస్టు 26 ప్రభాతవార్త :

అధికారులు ఈ-క్రాప్ బుకింగ్ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని రైల్వే కోడూరు శాసనసభ్యులు శ్రీనివాసులు అన్నారు. చిట్వేలి మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, ఉద్యానవన శాఖ వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు ఉద్యానవనశాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు తప్పనిసరిగా పొలాలలోనికి వెళ్లి విచారించి ఈ క్రాప్ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా పనిచేయాలని ఆయన కోరారు. పంట నమోదు కార్య క్రమం ద్వారా రైతులకు అతివృష్టి, అనావృష్టి ఇతర సమస్యల వల్ల పంట నష్టపోతే ప్రభుత్వం వారికి నష్టపరిహారం చెల్లిస్తుందని ఆయన అన్నారు. ఈక్రాప్ బుకింగ్ కార్యక్రమాన్ని కౌలు రైతులకు కూడా కల్పిస్తున్నామని కొరముట్ల తెలిపారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, మండల కన్వీనర్ శ్రీనివాసుల రెడ్డిలు మాట్లాడుతూ జిల్లాలో ఆరవ స్థానంలో ఉన్నామని త్వరితగతిన పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేసి జిల్లాలో మొదటి స్థానం చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మురళీకృష్ణ, మండల అభివృద్ధి అధికారి మోహన్, ఉద్యానవన శాఖ అధికారి ఆయేషా, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఉద్యానవన శాఖ సహాయకులు, వ్యవసాయ శాఖ సహాయకులు పాల్గొన్నారు

రాణి తిరుమల దేవి విద్యార్థుల ప్రభంజనం

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 26 ప్రభాతవార్త

యోగి వేమన విశ్వ విద్యాలయం డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాల్లో రాణి తిరుమల దేవి డిగ్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో జిపిఎ సాధించారని కళాశాల కరస్పాండెంట్ తరునేందు శేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బయోటెక్నాలజీ విభాగంలో. జి. వీర భారతి. 9.98, కె. వసుంధర 9.85, ఎన్ . హరి వర్ధనా 9.80, యం. భవిత 9.69, సి. వసుంధర 9.62,3 ఉషా 9.59, ఎస్ .నూరీ 9.55, యస్. సమీరా 9.52, కె లక్ష్మి 9.25 పి అరుకార 9.24. డి.యస్. రజియా సుల్తానా 9.23, వి. లక్ష్మి సుజమా 9.20, హెచ్. ఫర్హాన్ - 9.01, బీఎస్సి (యంఎస్ సియస్) విభాగంలో ఎస్. ముబీన్ తాజ్ 9.62 ఎన్. మాధవి 9.51 మధుగారి జి. మమత 9, 26, బి. వాసంతో 9.20, జి. మహిత 9.18 యస్. సుప్రజ 9.01. బి.కామ్ కంప్యూటర్స్ విభాగంలో కె. అఖిలా 8.79, యస్. ఫైజున్నిసా 8.67, యస్. యషియా 8.66, బి. లక్ష్మి ప్రసన్న 8.54. జీపీఏ.లు సాధించారని తెలిపారు. యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్లు అమర్ నాథ్ రెడ్డి, క్రిష్ణమూర్తి, సుబ్బరాయుడు. ఎన్ ఎస్ ఎస్ కో- ఆర్డినేటర్స్ సుధాకర్, రాశీష్ మరియు అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థినులు తదితరులు అభినందించారు.

రైతులు నష్టపోకుండా న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కల్పించడం జరుగుతోందన్నారు. టి.ఎం.ఆర్. సమీకృత దానా.. సరఫరా సదుపాయాన్ని పాడి రైతులకు కల్పించడం జరుగుతోందని, సబ్సిడీ ధరలతో గడ్డికోత మిషన్లు కూడా సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి రైతులకు ఎలాంటి నీటి కొరత లేకుండా వ్యవసాయ సలహా బోర్డు సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సీజన్ లో వ్యవసాయానికి ఎ లాంటి కొరత, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నా రు. రైతులకు అవసరమైన రుణాలను బ్యాంకు అధికారులు మంజూరు చేసి.. రైతుల ఆర్థిక ప్రగతికి తోడ్పడాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి.శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల వారీగా.. ఆర్బికేల పరిధిలో వ్యవసాయ సహాయకులు సీజన్ వారీగా ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటికి ఆశించే చీడ పీడలు, తెగుళ్ల నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకం మొదలైన ప్రక్రియల నిర్వహణపై ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ పీడీ రవీంద్రా రెడ్డి, ఉద్యానశాఖ డిడి మైఖేల్ రాజీవ్," ఆత్మ" పిడి విజయకుమారి, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా.శారద, సీఎం ఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) డిపిఎం రామకృష్ణ, మార్కెటింగ్ శాఖ ఎడి హిమశైల, ఫిషరీస్ ఎడి, సివిల్ సప్లై మేనేజర్ సుబ్బారెడ్డి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, ఎపిఎస్పిడి సిఏల్ ఎస్. ఈ., మైనర్ ఇరిగేషన్ అధికారులు, సహకార, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయడమే నా ధ్యేయం : కొరముట్ల

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేసేందుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన అన్నారు. ఉపసర్పంచ్ తోట శివసాయి మాట్లాడుతూ రైల్వేకోడూరు పట్టణంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని, ప్రతిఒక్కరు కొరముట్ల శ్రీనివాసులుకు రుణపడి ఉండాలని అన్నారు. ముఖ్యంగా మార్నింగ్‌వాక్ నందు పట్టణంలో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు భూమిపూజ కార్యక్రమాలను పూర్తి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, కోఆప్షన్‌మెంబర్ అన్వర్‌బాషా, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సి అధినేత గునిశెట్టి ప్రశాంతి రమేష్, వైఎస్ కరిముల్లా, మహేశ్వర్‌రెడ్డి, కొప్పల శంకరయ్య, రైల్వేకోడూరు పట్టణానికి చెందిన వైసిపి నాయకులు రమేష్, వైఎస్ అన్వర్‌బాషా, కరిముల్లా, రవూఫ్, ఎస్ఎ సలాం, రత్నయ్య, కోడూరు మస్తాన్, వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో సహకార బ్యాంకులు

(మొదటి పేజీ తరువాయి)

రుణాలు అందజేయడం సంతోషకరమన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చొరవతో సహకార బ్యాంకులకు ఆర్బికెలను అనుసంధానం చేశామన్నారు రాష్ట్రంలోని ప్రతి సహకార సంఘంలో కంప్యూటరైజ్ డు విధానాన్ని పూర్తి చేశామన్నారు. దీంతో భవిష్యత్తులో సహకార బ్యాంకుల ద్వారా గూగుల్ పే ఫోన్ వే ద్వారా సేవలందిస్తామన్నారు. వైయస్సార్ యంత్ర సేవ పథకం ద్వారా 350 ట్రాక్టర్లు మంజూరు చేశామన్నారు రైతులకు పాడి రైతులకు అవసరమైన రుణాలందించి వారికి అండగా నిలిచామన్నారు బంగారు రుణాలు రెండు కోట్ల నుండి 10 కోట్లకు పెంచామన్నారు. రుణం తీసుకున్న వారు సకాలంలో బ్యాంకులకు చెల్లించి బ్యాంకుల అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. సహకార బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు ఎక్కువ వడ్డీతో డిపాజిట్లు సేకరిస్తామన్నారు రాష్ట్ర ప్రజలకు సేవ చేయడమే సహకార బ్యాంకుల ప్రధాన లక్ష్మన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర ఆదర్శవంతమైన సహకార సంఘంగా అవార్డు ను అందుకున్న లింగాపురం అధ్యక్షులు ప్రతాపరెడ్డిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సలహాదారుడు సహదేవరెడ్డి చెన్నంరాజుపల్లె సహకార సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి లింగాపురం సహకార సంఘం అధ్యక్షులు ప్రతాపరెడ్డి టంగుటూరు సహకార సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోమకాటు వల్ల జరిగే చేటుపై ప్రజలకు అవగాహన కల్పించిన వైద్యులు

ప్రొద్దుటూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త



దోమ కాటు వల్ల ప్రజలకు కలిగే చేటును వివరిస్తూ స్థానిక ఈశ్వర్ రెడ్డి నగర్ లో ప్రభుత్వ వైద్యులు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా దోమకాటను నివారించాలంటే అందరం కలిస్తేనే పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు ఆడ ఎనాఫిల్ దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి వస్తుందని మలేరియా వ్యాధి వచ్చిన వ్యక్తి పై వాలిన దోమ ఇంకొక వ్యక్తిపై వాలితే మలేరియా సోకుతుందన్నారు. అలాగే డెంగ్యూ చికెన్ గునియా లాంటి ప్రమాదకరమైన వ్యాధులు దోమ కాటు వల్ల సోకే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా మెదడువాపు బోదకాలు ఇలాంటి వ్యాధులు సోకుతాయన్నారు. చూసుకోవడమే వ్యాధుల నివారణకు ఉత్తమ మార్గమని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వివి శివారెడ్డి, డాక్టర్ టి సురేష్, డాక్టర్ కె విజయ నాగేంద్ర, డాక్టర్ కే చక్రధర్ మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పన్నుల పేరుతో ప్రజలపై భారం మోపుతున్న జగన్ ప్రభుత్వం

ప్రొద్దుటూరు తేదేపా నాయకుల ఆరోపణ

ప్రొద్దుటూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలపై అనేక రకాల పన్నులతో జగన్ ప్రభుత్వం భారం మోపుతోందని నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు అందనంత పెరిగిపోయాయని తెదేపా పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లపోతుల నాగరాజులు ఆరోపించారు శుక్రవారం సాయంత్రం పొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 40,41 వార్డులలో ప్రొద్దుటూరు ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్ పల్లా లక్ష్మీదేవి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ జగన్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు వివరించారు. ఈ ముఖ్యమంత్రిని గద్యదించి తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబును గద్దెనెక్కించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి, సాయిరాం, బాబా ఫక్రుద్దీన్, సాయి, కిరణ్, జగదీష్, నాదెండ్ల షరీఫ్. తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించండి

- ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌ను కోరిన దళిత నాయకులు

ఓబులవారిపల్లె, ఆగస్టు 26, ప్రభాతవార్త

కడప వైఎస్ఆర్ ఉమ్మడి జిల్లాలలో ఉన్న దళితుల సమస్యలు పరిష్కరించి దళితుల అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా సమతా సైనిక్ దళ్ అధ్యక్షులు చౌదవరం సుబ్బనరసయ్య, దళిత నాయకులు విజయవాడలోని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్‌కు అతిథి గృహంలో దళితుల సమస్యలను తెలిపారు. దళితులపై దాడులు జరుగుతున్నాయని అలాంటి వారిపై కఠినంగా శిక్షించి దళితులకు రావాల్సిన పథకాలు రైతులకు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు అనవసర రాద్ధాంతాలు మానుకోవాలి

కడప కార్పొరేషన్, ఆగస్టు 26, ప్రభాతవార్త

టీడీపీ నాయకులు రాష్ట్రంలో రెండు రోజులుగా అనవసర రాద్ధాంతాలు, అలజడులు చేస్తున్నారని కడప మేయర్, వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంటు అధ్యక్షుడు సురేష్‌బాబు మండిపడ్డారు. శుక్రవారం కడప నగరంలోని వైకాపా కార్యాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేత చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో కావాలని గొడవలు సృష్టించి, రాష్ట్ర వ్యాప్తంగా అల్లర్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఉద్యోగాలు ఇవ్వలేదని టీడీపీ నేతలు ఆందోళన చేయడం దారుణమన్నారు. గత టీడీపీ హయాంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ఎన్నో అక్రమ కేసులు పెట్టారన్నారు. పులివెందులలో శాంతియుతంగా నిరసన తెలిపితే 300 మందికి పైగా నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టలేదా అని ప్రశ్నించారు. పాదయాత్ర సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షలాది ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌ను నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు అఫ్జల్‌ఖాన్, పాకా సురేష్, గుండ్లపల్లి గరుడాద్రి, పసుపులేటి మనోజ్ పాల్గొన్నారు.

కేంద్ర బృంధం వస్తోందన్న సమాచారంతో జెసిబిలతో ఉపాధి హామీ పనులు

(మొదటి పేజీ తరువాయి)



కేంద్ర బృంధం వస్తుందన్న సమాచారంతో ఆగమేఘాలపై జెసిబిలతో పనులు :

ఏప్రిల్, మే నెలలో పనులు చేయకుండానే కూలీల పేరుతో నిధులు అధికారులు పక్కదారి పట్టించారు. అయితే ఈ పనులను తనిఖీ చేసేందుకు కేంద్ర బృంధం వస్తున్నట్లు సమాచారం. ఉపాధి కార్యాలయంకు వచ్చింది. దీంతో పెద్ద సార్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశమై ఎక్కడ పనులు చేయలేదో, కొలతలు లేవో చూసుకోవాలని చెప్పారు. దీంతో పనులు చేయని పంచాయతీల్లో రాత్రికి రాత్రే జెసిబిలతో పనులు చేసి గుంతల్లో ఎక్కువ చేసినట్లు చేసే పనుల్లో బిజీ అయిపోయారు. ఒక్కొక్క పంచాయతీలో 10 వర్క్ ఐడిలను కేంద్ర బృంధం పర్యటిస్తుంది. సంచర్ల, రామేశ్వరంలోని కుమ్మరకుంటలో 6 వర్క్ ఐడిలలో పనులకు 4 ఐడిలలోని గుంతల్లో జెబిసితో చేశారు. కాశినాయన మండలంలోని గొంటువారిపల్లి దగ్గరలోని అగ్రిగోల్డ్ భూములు ప్రస్తుతం సిబిఐ పరిధిలో విచారణలో ఉన్నాయి. ఆ భూముల్లో ఇప్పటి వరకు 10 లక్షల భూములలోని ఉపాధి హామీ పనులు గుంతలు పూడ్చిచేస్తే వృధాగా నిధులు మట్టిపాలు కావలసి వస్తోంది. అంతేకాకుండా కూలీలలో నచ్చిన వారికి ఒక విధంగా, నచ్చని వారికి మరోక విధంగా కూలి డబ్బులు వేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై అధికారులు స్పందించి విచారించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నేషనల్ హైవేపై రైతులో జెసి చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

నూతనంగా ప్రారంభించిన ఎంపిడిఒ భవనాన్ని సందర్శించారు. ఆమె రాక సందర్భంగా మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆమెకు స్వాగతం పలికారు. మండలంలోని వైసిపి నాయకులు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో నాడు నేడులో భాగంగా నందలూరు మండలానికి 18 స్కూళ్లకు నిధులు మంజూరు అయ్యాయని, గొల్లపల్లెలోని ఉర్దూ ప్రైమరి, ఎలిమెంటరి స్కూళ్ల యొక్క పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఇందులో దాదాపు 32 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ రెండు పాఠశాలలు స్లాబు పెచ్చులు ఊడపోయి పూర్తిగా పడిపోయే దశలో ఉందని, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలకు పిల్లలను పంపించాలంటే భయపడుతున్నారని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ఈ రెండు పాఠశాలలను నాడు నేడు కార్యక్రమంలో రెండో విడత ఎంపిక చేసి పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, తహశీల్దారు ఉదయ్ శంకంరాజు, మండల విఆర్ఒలు, మండల కోఆప్షన్ సభ్యులు కలిముల్లాఖాన్, తుమ్మల శ్రీధర్‌గౌడ్, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కొనసాగుతున్న కమీషన్ల పర్వం

(మొదటి పేజీ తరువాయి)

ఈ భూములకు సంబంధించిన రైతులు పరిహారం ఇవ్వాలని అధికారులను కోరగా పరిహారం పంపిణీలో కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు 10 నుంచి 20 శాతం కమీషన్లు రూపంలో ఒప్పందాలు కుదుర్చుకొని చెక్కులు సిద్ధం చేసి బ్యాంక్‌లకు పంపినట్లు సమాచారం. అయితే కొంత మంది రైతులు బోగస్ పట్టాదారు పాసుపుస్తకాలు, రికార్డులు తయారు చేయించుకొని అర్హులైన రైతులకు సంబంధించిన రికార్డులను అడంగల్, తదితర రికార్డులను తారుమారు చేసినట్లు కొంత మంది రైతులు ఆరోపిస్తు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొంత మంది రెవెన్యూ అధికారుల నిర్వాకంతో అర్హులకు మొండి చేయి చూపించారన్నారు. మంగంపేట రెవెన్యూ పొలాలలో పరిహారం పంపిణీలో భారీగా కమీషన్ల పర్వం కొనసాగుతున్నట్లు ఎక్కడ చూసినా రైతులు, ప్రజలు ఈ విషయాలపై చర్చించుకుంటున్నారు. మంగంపేట కాపుపల్లె గ్రామానికి చెందిన 8 సర్వే నెంబరలో ఉన్న కాత్రేవుడు భూములకు ప్రత్యామ్నాయంగా మరో చోట రెవెన్యూ అధికారులు ఏపీఎండీసీ సంస్థ భూములు చూపించాలని అధికారులను కోరారు. ఈ పరిహారం కమీషన్లపై రాజంపేట ఆర్డీవో కోదండరామ్‌ను వివరణ కోరగా ఇంత వరకు ఎవరికీ పరిహారం చెక్కులు అందజేయలేదని గతంలో ఏవైనా జరిగిఉంటే చెప్పలేమని ఈ కమీషన్లపై మా దృష్టికి రాలేదన్నారు. ఎవరైనా మీ దగ్గర సమాచారం ఉంటే మాకు తెలిపితే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

మిలియన్ మార్చ్ భగ్నానికి ఉపాధ్యాయ ఉద్యోగులు నోటీసులు

మదనపల్లెక్రైం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చలో విజయవాడ సెప్టెంబర్ ఒకటిన మిలియన్ మార్చ్ ఉద్యమాన్ని భగ్నం చేసేందుకు సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగులకు పోలీసులు నోటీసులు అందజేశారు. దీనిని ఏపిసిపిఎస్ ఈఏ ఖండించింది. సెప్టెంబర్ 1 మిలియన్‌మార్చ్‌కు శాంతియుతంగా ఆందోళన ర్యాలీకి వెళ్లకూడదంటూ బలవంతంగా నోటీసులు అందజేయడాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్, శ్రీనివాసులు ఖండించారు.

అంకాలమ్మ అమ్మవారికి విశేష పూజలు

కలికిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త :

కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో గ్రామ దేవతగా వెలసిన అంకాలమ్మ అమ్మ వారికి శుక్రవారం ఆలయ నిర్వాహకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు రామక్రిష్ణ, రమణ, ప్రసాద్, సిద్దయ్యలు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయంలో హిందూ ముస్లింలు సోదరభావంతో పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖాజా, మణి, రమణ పలువురు భక్తులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటిన్ ధ్వంసం చేయడం హేయమైన చర్య : టిడిపి

కలికిరి, ఆగస్టు 26 ప్రభాతవార్త :

కుప్పంలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడును వైసిపి నాయకులు అడ్డుకోవడం, టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన అన్నాక్యాంటిన్‌ను వైసిపి కార్యకర్తలు ధ్వంసం చేయడం హేయమైన చర్య అని మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్, మండల బిసిసెల్ అధ్యక్షులు జనార్ధన్‌గౌడ్, మండల సీనియర్ నాయకులు వాటర్‌షెడ్ రవిలు ఖండించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్ష నాయకులపై దాడులు హెచ్చుమీరాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధినేత చంద్రబాబునాయుడు నియోజకవర్గంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు కుప్పం పర్యటన చేపడితే వైసిపి గుండాలు అడుగడుగునా ఆటంకాలు కల్పించడం వారి పిరికితనానికి నిదర్శన మన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంభం వెంకట రమణారెడ్డి, మర్రికుంట పల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, రెడ్డప్పరెడ్డి, పీలేరు నియోజకవర్గ టిడిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు అగస్తీశ్వర్, నాయకులు శ్రీనివాసవర్మ, మోహన్, అర్బర్, మున్వర్, మాజీ జడ్పిటిసి మాలతి, మైనార్టీ నాయకులు అస్లాం, సీనియర్ నాయకులు శంకరప్ప, చిన్నరెడ్డెయ్య, తెలుగుయువత అధ్యక్షులు శ్రీనివాసులు, మహిళా నాయకురాలు రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక లోపంతో ఆగిన నాగర్‌కోయిల్ టు ముంబై ఎక్స్‌ప్రెస్ రైలు

ములకల చెరువు, ఆగస్టు 26, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం, కురబలకోట రైల్వేస్టేషన్, బి.కొత్తకోట మండలంలోని తుమ్మనంగుట్ట రైల్వేస్టేషన్ మధ్యలో రైలు ఇంజిన్‌లో ఏర్పడిన సాంకేతిక లోపంతో తిరుపతి టు మహారాష్ట్ర వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు శుక్రవారం సాయంత్రం గంటన్నర పాటు నిలిచిపోయింది. రైల్వేస్టేషన్ మార్గం మధ్యలో ఆగిపోవడంతో పలువురు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. పలువురు ప్రయాణికులు బస్సులను ఆశ్రయించారు. రైల్వే అధికారులు చర్యలు చేపట్టడంతో ధర్మవరం నుంచి మరో ఇంజిన్ వచ్చి ఆ ఇంజిన్‌తో రైలు వెళ్లింది. నాగర్‌కోయిల్ నుంచి ముంబై వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు ములకలచెరువు రైల్వేస్టేషన్‌లో గంట పాటు నిలిచిపోయింది. నరసాపూర్ టు ధర్మవరం వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు కూడా గంటపాటు తుమ్మణంగుట్ట రైల్వేస్టేషన్‌లో ఆగిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

40 లిక్కర్ బాటిళ్లు స్వాధీనం...వ్యక్తి అరెస్టు

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 26, ప్రభాతవార్త

మండలంలోని చౌటపల్లె పంచాయతీలోని మర్రిచెట్టు క్రాస్ వద్ద ఓ వ్యక్తి 40 లిక్కర్ బాటిళ్లను తీసుకెళ్తుండగా శుక్రవారం అతన్ని అరెస్టు చేసి లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వినోద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు అరెస్టు చేసిన వెంటనే శుక్రవారం కోర్టుకు అప్పగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్, నాగయ్య, శంకర్‌రెడ్డి, సురేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ఆ మహిళా ఉద్యోగినిపై చర్య తీసుకోండి

కడప కార్పొరేషన్, ఆగస్టు 26, ప్రభాతవార్త



కడప వైద్య ఆరోగ్యశాఖ కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం పొందిన నగర కోఆపరేటివ్ కాలనీకి చెందిన ఓ మహిళా ఉద్యోగినిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు, బీసీ గంగులు, జీవీ రమణ, ఓబులేసు జిల్లా అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నగరానికి చెందిన ఓ మహిళా ఉద్యోగిని గత 2000 సంవత్సరం నుంచి వైద్యశాఖలో ఉద్యోగం చేస్తున్నదని పేర్కొన్నారు. ఆమె తండ్రి విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి, ఆమె తల్లి వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వ ఉద్యోగిని అని తెలిపారు. సదరు మహిళ నకిలీ సర్టిఫికెట్లతో మోసంతో ఉద్యోగం పొందిందని ఆరోపించారు. ఈ విషయమై సమాచారం ఇవ్వాలని ఆర్టీఐ ద్వారా వైద్యశాఖ అధికారులు కోరినప్పటికీ వారు స్పందించడం లేదన్నారు. కనుక జిల్లా అధికారులు ఈ విషయమై స్పందించి ఆ ఉద్యోగినిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా ఇన్‌ఛార్జి సగిలి గుర్రప్ప పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి..

దువ్వూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త

ఈనెల 31వ తేదీన ప్రజలు జరుపుకొనే వినాయక చవితి పండగ సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై కేసీ రాజు తెలిపారు. ముందుగా ఫలానా చోట, ఫలా సమయంలో విగ్రహం ఏర్పాటు చేసుకుంటామని, అలాగే పంచాయతీ అనుమతి పత్రం, విద్యుత్తు తదితర అన్ని వివరాలతో కమిటీ సభ్యులు సంతకాలు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిని పరిశీలించి పోలీసుశాఖ అనుమతి ఇస్తుందన్నారు. అనంతరం కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటులో ప్రేజలందరూ పోలీసుశాఖ సహకరించాలన్నారు.

మండలానికి 3 డ్రోన్లు మంజూరు

దువ్వూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని రైతులకు వ్యవసాయశాఖ తరుపున ఈ ఏడాది మందులు పిచికారి చేసేందుకు 3 డ్రోన్లు మంజూరైనట్లు వ్యవసాయాధికారి అమరనాథ్‌రెడ్డి తెలిపారు. అవసరమైన రైతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వీటి విలువ రూ.10లక్షలని, సబ్సిడీ రూ.4లక్షలు పోను మిగిలిన రూ.6లక్షలు చెల్లించాలన్నారు. విధి విధానాలు తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు.

చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

ములకల చెరువు, ఆగస్టు 26, ప్రభాతవార్త

వినాయకచవితి ఉత్సవాలను మండలంలోని ప్రజలు ప్రశాంతంగా జరుపు కోవాలని ఎస్సై డి.వై.స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండపాలలో వినాయకుని నిలిపే రెండు రోజుల ముందు తమకు వారు నిలిపే ప్రదేశం, నిర్వాహకుల పేర్లు, ఏ రోజున ఏ చోట వినాయకుని నిమజ్జనం చేస్తారో వాటి వివరాలు పొందుపరిచి తమకు వినతిపత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు. నిమజ్జనం రోజున ఊరేగింపులో డీజేలు అనుమతి లేదని ఆయన తెలిపారు. రహదారుల్లో నడిరోడ్డుపై విగ్రహాలను ప్రతిష్టించరాదని తెలిపారు మండపాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలని, అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో 3వ రోజు నిమజ్జనం కార్యక్రమాలు పూర్తి చేయాలన్నారు. పోలీసుల నిబంధనల మేరకు వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకునేందుకు ప్రజలు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.

జాతీయ స్థాయి షూటింగ్ బాల్ జట్టుకు వీఎస్ఆర్ మాంటిస్సోరి స్కూల్ విద్యార్థి ఎంపిక

ములకల చెరువు, ఆగస్టు 26, ప్రభాతవార్త

ములకల చెరువు మండలం సోంపల్లి పంచాయతీ, రెడ్డివారిపల్లె వద్ద గల వీఎస్ఆర్ మాంటిస్సోరి పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఎం.అరుణ్ కుమార్ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ జట్టుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల పీఈటీ మురళీ తెలిపారు. ఇటీవల ప్రకాశం జిల్లా, పెద్దపట్టుపాలెంలో జరిగిన రాష్ట్రస్థాయిలో రాణించిన విద్యార్థిని జాతీయ స్థాయిలో షూటింగ్ బాల్ జట్టులో ఆడేందుకు సెలెక్టర్లు ఎంపిక చేసినట్లు తెలిపారు. బీహార్ రాష్ట్రం, బుద్ధగయలో ఈ ఏడాది సెప్టెంబరు నెలలో 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు రెండు రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నట్లు ఆయన తెలి పారు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల యాజమాన్యం, హెడ్మాస్టర్, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

విద్యార్థులు క్రీడలల్లోనూ రాణించాలి

కడప కార్పొరేషన్, ఆగస్టు 26, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు బోధించే పాఠాలు ఏకాగ్రతతో విని శ్రద్ధగా చదువుకోవాలని కార్పొరేటర్ పాకా సురేష్ అన్నారు. చదువులోనే కాక క్రీడల్లో కూడా రాణించాలని పేర్కొన్నారు. ఏపీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అలాగే కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి కడప నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. శుక్రవారం స్థానిక గాంధీ స్కూల్‌లో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కటింగ్ చేశారు. విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలకు సంబంధించిన వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు పాకా సురేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో అర్హులకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శ్రీరంజన్‌రెడ్డి, లక్ష్మయ్య, శంకర్‌రెడ్డి, శ్రీరామ్ సుబ్బరాయుడు, రియాజ్, వినోద్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి..

కడప వైద్య విభాగం, ఆగస్టు 26, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలం ఇంద్రానగర్ గ్రామానికి చెందిన సి.కదిరమ్మ, ఎస్.నడిపమ్మపై అదే గ్రామానికి చెందిన సగిలి మల్లమ్మ భర్త రాముడు, వారి కుమారులు శ్రీను, శివకృష్ణ, లక్ష్మయ్యలు కలిసి మా స్థలాన్ని కబ్జా చేయాలని ఏదో ఒక సాకుతో మాపైకి గొడవకు వస్తున్నారని వాళ్లందరూ కలిసి పక్క గ్రామమైన కొప్పర్తి నుంచి కిరాయి రౌడీలను తీసుకువచ్చి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారి నుంచి మా కుటుంబానికి ప్రాణహాని ఉందని కదిరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మాపై సోమవారం గొడవ చేయగా నేను, మా అమ్మ నడిపెమ్మ కలిసి పెండ్లిమర్రి పోలీసుస్టేషన్‌కు వెళ్లి వారిపై ఫిర్యాదు చేయగా మేము ఇచ్చిన ఫిర్యాదు తీసుకోకుండా మాపై గొడవ చేసిన వారు ఇచ్చిన ఫిర్యాదు తీసుకోవడం చాలా దారుణమన్నారు. మా స్థలాన్ని కబ్జా చేయాలని వారందరూ కలిసి కుట్ర పడుతున్నారని కదిరమ్మ తెలిపారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ విచారణ జరిపి మేము ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయాలని, మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

అధికారులు నాకు న్యాయం చేయాలి

- తద్ది షేక్ ఖాసీంబీ

కడప వైద్య విభాగం, ఆగస్టు 26, ప్రభాతవార్త

నాకు ఎటువంటి సంబంధం లేని అప్పనా మాకు పుట్టినట్లు నాటకం ఆడుతూ నా భూమిని నా ఇంటిని కాజేయాలని అక్రమాలకు పాల్పడుతున్నారని తద్ది షేక్ ఖాసీంబీ తెలిపారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడుతూ నా భర్త చిన్న ఖాసీం సాహెబ్ నుంచి వారసత్వంగా దువ్వూరు మండలం మాచనపల్లె గ్రామ పొలంలో ఒక ఎకరా 50 సెంట్లు వచ్చిందని తెలపారు. నా భర్త ఖాసీం సాహెబ్ 1997లో చనిపోయారని తెలిపారు. నా భర్త మరణానంతరం కర్నూలు జిల్లా చాగలమర్రి గ్రామంలో నా భర్త తాలూకు ఇంటిలో ఉంటున్నానని తెలిపారు. అయితే నా అన్న కుమార్తె అయిన మిద్దె అప్పనా ఆమె భర్త మిద్దె అక్బర్ బాషా సౌదీకి వెళ్తూ అప్పనా తన ఇంటిలోనే వదిలి వెళ్లారు. అప్పనా భర్త సౌదీకి పంపేందుకు డబ్బులు కావాలంటే భూమిని కుదువ పెట్టి డబ్బులు తెచ్చి ఇచ్చానని తెలిపారు. కొద్దిరోజుల తరువాత భూమిని విడిపించమని చెప్పి దువ్వూరు సబ్ రిజిస్ట్రరు ఆఫీసుకు వెళ్తే నా ఫొటోలు, నా వేలిముద్రలు తీసుకొని నా మేనకోడలు అప్పన తన పేరిట రిజిష్టరు చేయించుకుందని తెలిపారు. తన మోసాన్ని తెలుసుకొని 2011లో ఆ రిజిష్టర్‌ను రద్దు చేయించానని తెలిపారు. కొంత కాలానికి నాతో గొడవ పెట్టుకొని భూమి, ఇల్లు నాదేనని నన్ను గెంటేసిందన్నారు. ఇంటిని కూడా మోసపూరితంగా నా భర్తకు ఏకైక కుమార్తె అని చెప్పి ఆమె పిల్లలకు దానం కింద ఇచ్చినట్లుగా నన్ను బెదిరించి రాయించుకుంది. ఇప్పుడు నా భూమిని, నా ఇళ్లను కూడా కాజేయాలని అబద్దాలతో అక్రమ పద్ధతుల్లో ప్రయత్నం చేస్తోందని తెలిపారు. కావున తనకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటోంది. సమావేశంలో అమానుల్లా పాల్గొన్నారు.

GENERAL PUBLIC NOTICE

Under the instructions of my clint m/s shriram city union finance ltd,Kadapa2 branch issues the following notice to the General public my client intend to grant loan to smt.Sri. .Syed KhajaMohiddin S/o Syed KhaderBasha all are residents of D.No..6/141, Arts College Road, Proddutur, YSR Kadapa District, Andhra Pradesh, bymotgages, saleagreements,courattachments, courtdisputes,etc,shall be informed to the addresses mentioned below within 7days.from the date of this notice.otherwise matter objections will not bind on my clients in the regard

Schedule of property Item No.1:-

Y.S.R.Kadapa District, Proddatur Registration, Proddatur Sub District, Proddatur Mandal, Thallamarpuram Gram Panchayat and village accounts, Sy.No.133, a total extent of Ac.6.00 cents of land coverted into house plots under a layout called "SAI SRI DATTA NAGAR" and in it Plot bearing No.480, an extent of Ac.0.09 cents and 412 sq.links or 0.037 hectors of site, bounded on:-
East: 26 ft. width joint road, West: Site in Plot No.481 shown in item No.2
North: 20 ft. width Road, South: Site in Plot No.482 shown in item No.3
Within these, site admeasuring East to West on Northern side including half share in Road 90 ½ ft. or 27.584 mts, East to West on Southern side 73 ½ ft. or 22.402 mts, North to South on Eastern side 29 ft. or 8.839 mts and North to South on Western side 71 ft. or 21.640 mts comprising a total extent of Ac.0.09 cents and 412 sq.links or 0.037 hectors of site along with all easementary rights.

Item No.2:-

Y.S.R.Kadapa District, Proddatur Registration, Proddatur Sub District, Proddatur Mandal, Thallamarpuram Gram Panchayat and village accounts, Sy.No.133, a total extent of Ac.6.00 cents of land coverted into house plots under a layout called "SAI SRI DATTA NAGAR" and in it Plot bearing No.481, an extent of Ac.0.10 cents and 981 sq.links or 0.044 hectors of site, bounded on:-
East: Site in Plot No.480 shown in item No.1, West: Land of others;
North: 20 ft. width Road, South: Site in Plot No.482 shown in item No.3,
Within these, site admeasuring East to West on Northern side 62 ½ ft. or 19.050 mts, East to West on Southern side 45 ft. or 13.716 mts, North to South on Eastern side 71 ft. or 21.640 mts and North to South on Western side 107 ft. or 32.613 mts comprising a total extent of Ac.0.10 cents and 981 sq.links or 0.044 hectors of site along with all easementary rights.

Item No.3:-

Y.S.R.Kadapa District, Proddatur Registration, Proddatur Sub District, Proddatur Mandal, Thallamarpuram Gram Panchayat and village accounts, Sy.No.133, a total extent of Ac.6.00 cents of land coverted into house plots under a layout called "SAI SRI DATTA NAGAR" and in it Plot bearing No.482, an extent of Ac.0.08 cents or 0.032 hectors of site, bounded on:-
East: 24 ft. width joint road, West: Land of others, North: Site in Plot Nos.480 and 481 shown in items 1 and 2; South: Site in Plot No.483;
Within these, site admeasuring East to West on Northern side 118 ½ft. or 36.118 mts, East to West on Southern side 114 ft. or 34.747 mts, North to South 30 ft. or 9.144 mts comprising a total extent of Ac.0.08 cents or 0.032 hectors of site along with all easementary rights.

ADVOCATE PRODDATUR, G.PARAMESWAR KUMAR

రేపే జింకా వెంకటసుబ్బయ్య శతజయంతి సభ

ప్రొద్దుటూరు అర్బన్ ఆగస్టు 26, ప్రభాతవార్త

ఈనెల 28వతేది ఆదివారం ఉదయం 10 గంటలకు పద్మశాలి కళ్యాణ మండపంలో చేనేత ఉద్యమం స్ఫూర్తి ప్రదాత జింకా వేంకట సుబ్బయ్య శత జయంతి సభ నిర్వహిస్తున్నట్లు ఆయన కొమారుడు సాహితీవేత్త జింకా సుబ్ర మణ్యం నేడు పత్రికా ప్రకటన లో తెలిపారు. ఈసభలో విశిష్ట అతిథిగా కర్నూలు పార్లమెంటు సభ్యుడు డా.సింగరి సంజీవకుమార్, శాసనమండలి సభ్యులు ఆర్.రమేష్ యాదవ్, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి, ముని సిపల్ చైర్మన్ భీమనపల్లే లక్ష్మీదేవి జాతీయ చేనేత ఐక్యవేదిక కన్వీనర్ అవ్వారు మల్లికార్జున పాల్గొంటారు. జన్మదినసందర్భంగా రక్తదాన శిబిరం, పేదలకు వస్త్ర దానం, పుస్తకావిష్కరణ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

వ్యవసాయ పంటల గుర్తింపు వేగవంతం చేయండి

– డిప్యూటీ తహసీల్దారు హరిప్రసాద్

తంబళ్లపల్లె, ఆగస్టు 26, ప్రభాతవార్త

తంబళ్లపల్లె మండల తహసీల్దారు కళావతి ఆదేశాల మేరకు ఖరీఫ్ పంటల సాగు గుర్తింపు వేగవంతం చేయాలని డిప్యూటీ తహసీల్దారు హరిప్రసాద్ అధి కారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మండలంలోని కుక్కరాజుపల్లి పంచా యతీలో పలు రకాల పంటల గుర్తింపు రైతుల సమక్షంలో చేపట్టారు. మండలం లో ఇప్పటికి కేవలం 10 గ్రామాల్లోనే పంటలు గుర్తింపు కార్యక్రమం మొదలు పెట్టారని వెంటనే మిగతా గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది చొరవ చూపి కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని రకాల పంటలను తనిఖీ చేసి పండించిన రైతు పేరుతో అనుసంధానం చేస్తామని చెప్పారు. మారుమూల గ్రామాల్లోని రైతులు తాము పండించిన పంటల వివరాలను సంబంధిత వీఆర్వోలు, వీఆర్ఏల దృష్టికి తీసుకెళ్లి ఫీల్డ్ క్రాప్ బుకింగ్ అజమాయిషి చేయించుకోవాలన్నారు. ఈ కార్య క్రమం ద్వారా భవిష్యత్తులో రైతులకు అన్ని రకాలుగా మంచి జరుగుతుందని సూచించారు. ఆయన వెంట వీఆర్వో, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

– ఎంపీహెచ్ఈవో వెంకట రమణ

తంబళ్లపల్లె, ఆగస్టు 26, ప్రభాతవార్త:

కోసువారిపల్లె డాక్టర్ నిరంజన్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి శుక్ర వారం డ్రై డే నిర్వహించాలని ఎంపీహెచ్ ఈవో వెంకటరమణ పిలుపునిచ్చారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం తంబళ్లపల్లె ఆసుపత్రి మేల్ వర్కర్స్ కృష్ణ నాయక్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక ఎస్టీ హాస్టల్, బీసీ హాస్టల్, మెయిన్ బజార్, పలు వీధుల్లో మలాథియాన్ పిచికారితో పాటు బ్లీచింగ్ చల్లించారు. వర్షాకాలం కావడంతో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతతో పాటు మురికి నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. వేపాకు పొగ వేసుకొని చిన్నపాటి జ్వరం వచ్చినా వెంటనే సమీపంలోని ఆసుపత్రిలో రక్తపరీక్షలు చేయించుకొని తగు వైద్యం తీసుకోవాలని ప్రనజలకు సూచించారు. వారి వెంట ఆశ కార్యకర్తలు రెడ్డమ్మ, విజయకుమారి, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

మల్లయ్య కొండల్లో వైభవంగా చివరి శ్రావణ శుక్రవారం

తంబళ్లపల్లె, ఆగస్టు 26, ప్రభాతవార్త

తంబళ్లపల్లెకు సమీపంలోని మల్ల య్యకొండ శివాలయంలో చివరి శ్రావణ శుక్రవారం కావడంతో భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఉదయం అర్చకులు ఈశ్వ రప్ప, మల్లికార్జున స్వాములు మహాశివు నికి దూపదీప నైవేద్యాలతో పాటు సహస్ర నామార్చన, ఆకు పూజ, అర్చనలు, అభిషేకాలు ముగించి శంఖారావం గావించారు. అనంతరం కొండకు హాజరైన భక్తులు దంపతులు మల్లయ్య కొడ శివాలయానికి చెందిన గోవులకు ప్రత్యేక పూజ లు చేసి మొక్కులను తీర్చుకున్నారు. ముఖ్యంగా మహిళలు చివరి శ్రావణ శుక్రవా రం కావ డంతో ఉపవాస దీక్షలు ముగించి స్వామితో పాటు గౌరమ్మ ఆలయంలో ప్రత్యేక స్వామితో పాటు గౌరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కోర్కె లను తీర్చాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ అధికారి కొండ కిట్ట ధర్మకర్తల మండలి సభ్యులు భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

త్వరలో బాస్ కొత్త కన్వీనర్ల నియామకం

వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :

భారతీయ అంబేద్కర్ సేన(బాస్) త్వరలో నూతన కమిటీ కన్వీనర్ల నియామకం జరుగుతుందని వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలు అన్ని రద్దు చేసినట్లు తెలిపారు. 2012 డిసెంబర్ 20న బాస్ అవిర్భావం జరిగిందని వచ్చే డిసెంబర్ నాటికి తొలి దశాబ్దాన్ని విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. నూతన కమిటీలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర కన్వీనర్‌తో పాటు మరో ముగ్గురు కోకన్వీనర్లను నియమిస్తామన్నారు. నవంబర్ 26న జరిగే మహాసంగ్రామంను విజయవంతం చేయాలని కోరారు.

వైసిపికి నిరసనగా టిడిపి ముస్లింలు ధర్నా

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విధ్వంసాలను నిరసిస్తూ రాష్ట్ర టిడిపి ముస్లిమైనార్టీ నాయకులు శుక్రవారం ధ ర్నా నిర్వహించారు. కుప్పంలో అన్నా క్యాంటిన్ ధ్వంసం చేసినందుకు గానూ నిరసన చేపట్టినట్లు రాష్ట్ర మైనార్టీ జనం ల్ సెక్రటరీ ఎస్ఎం.రఫి తెలిపారు. వైకాపా ప్రభుత్వం ఇకనైనా తీరుమార్చుకొని ప్రజాసమస్యలపై దృష్టి పెట్టాల న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ముస్తక్‌అహ్మద్, కదిరి మాజీ ఎమ్మెల్యే చాంద్‌బాషా, నాయకులు గాజుల ఖాదర్ బాషా, తాజ్‌బాషా, నిస్సార్‌అహ్మద్, సికింధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకిమహర్షి విగ్రహ ప్రతిష్ట

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :

పట్టణంలోని బికెపల్లి చంద్రాకాలనీ వాల్మీకినగర్‌లో శుక్రవారం శ్రీమహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టను ఘనంగా నిర్వ హించారు. ప్రత్యేక పూజలకు వాల్మీకి రిజ ర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గువ్వల యోగానందబాబు హాజర య్యారు. వార్డు కౌన్సిలర్ ఆర్వి.శివారెడ్డి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక జనాభా ఉన్న ప్రాంతాల్లో వాల్మీకి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని ఐక్యత చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాకేరమణ, త్యాగరాజు, చిన్నరెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

నేడు బహుమతులు పంపిణీ

పులివెందుల రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త :

యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో భారత అణుశక్తి విభా గం నిర్వహిస్తున్న ఐకానిక్ వారోత్సవాల్లో భాగంగా పులివెందుల శ్రీచైతన్య, నలం ద, విద్యాధరి, వేముల జడ్పీ హైస్కూల్, కస్తూర్బాగాంధీ స్కూళ్లల్లో చదువుతున్న విద్యార్థులు యురేనియం సంస్థ నిర్వహించిన పలు పోటీలలో ప్రతిభ చూపారు. వీరికి శనివారం సంస్థ జనరల్ మేనేజరు యం.యస్.రావు చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేయనున్నారు.

వెలుగు పాఠశాలలో మథర్‌థేరిస్సా జయంతి వేడుకలు

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం విశ్వమాత మథర్‌థేరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ కార్యదర్శి ఉదయ్‌మోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మథర్‌థేరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీలాకుమారి, గీత, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేస్తున్న కృషిని స్ఫూర్తిగా తీసుకోండి

– రాష్ట్ర పద్మశాలి సంఘం డైరెక్టర్ సురేంద్రనాథ్

తంబళ్లపల్లె, ఆగస్టు 26, ప్రభాతవార్త

సచివాలయ ఉద్యోగులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ప్రజల కోసం చేస్తున్న కృషిని స్ఫూర్తిగా తీసుకొని పని చేయాలని పద్మశాలి సంఘ డైరెక్టర్ సురేంద్రనాథ్ కోరారు. శుక్రవారం ఆయన మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీడీవో ఆనంద్‌కుమార్‌తో కలిసి రేణుమాకులపల్లి సచివా లయాన్ని తనిఖీ చేశారు. స్థానిక ప్రజలు తమ సమస్యలు సచివాలయ ఉద్యో గులు, వాలంటీర్లు సకాలంలో పరిష్కరిస్తున్నట్లు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పక్కా గృహాల నిర్మా ణంతో పాటు సంక్షేమ పథకాల అమలు చేయడంలో మీరే సూత్రదారులని అధి కారులు స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పని చేసి ఎమ్మెల్యే ఆకాంక్ష మేరకు మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. వారి వెంట ఎమ్మెల్యే అంతరంగిక కార్యదర్శి మస్తాన్, సర్పంచ్ అలీఅహ్మద్, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

అధికదిగుబడిపై రైతులకు సూచనలు

ఉద్యాశాఖఅధికారి...తేజశ్విని

పెద్దమండ్యం ఆగస్టు 26 ప్రభాతవార్త

ఆరోగ్యకరమైన పంటలు, అధిక దిగుబడి సాధిచడంలో మెళుకువలు నేర్పుతూ ఆధునిక వ్యవసాయపద్ధతులపై దృష్టిసారించాలని ఉద్యాసశాఖ అధికారి తేజశ్విని అన్నారు. శుక్రవారం మండలరైతులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. కామధేనురైతు ఉత్పత్తిదారుల సమస్థ ప్రథమ వార్షికోత్సవం మహా సభను నిర్వహించి ఈసభలో వెంచూరఅగ్రికల్చర్,శుముఖనూట్రియన్ ప్రతినిధులు స్టాలు ఏర్పాటు చేశారు. వివిదరకాల ఎరువులు వాటి ఉపయోగాలపై రైతులకు అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిమాస్ డైరెక్టర్ వినాయక్‌రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ గంగాద్రి ఎంపిడివో శ్రీధర్, పశువైద్యాదికారి ఉస్మాన్, ఎఫ్‌పివో సిఈవో అమర్‌నాథరెడ్డి, నారాయనస్వామినాయక్, వేణుమాధవ్, రైతులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆర్థిక అభివృద్ధే జగన్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు ఆగస్టు 26, ప్రభాతవార్త

రాష్ట్రంలోని పేద కుటుంబాల పిల్ల లకు అన్ని విధాలుగా అండగా నిలిచి మరి న్ని మేలు చేకూర్చి ఆర్థికంగా నిల దొక్కు కోవడమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మె ల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నా రు. శుక్రవారం ఉదయం స్థానిక 34వ వార్డులో కౌన్సిలర్ పోసా వరలక్ష్మి వైసిపి వార్డు ఇంచార్జ్ పోసా భాస్కర్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి తీరును ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసీపీ కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి ఇర్ఫాన్‌బాష, దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగశ యనం రాగా నరసింహారావు మార్తల గురు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మెగా రక్తదానం, అన్నదానం

కమలాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త

కడప జిల్లా కమలాపురం పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మదర్ థెరిసా 112వ జయంతిని శుక్రవారం కమలా పురం మదర్ థెరిసా సేవా సమితి చారిట బుల్ ట్రస్ట్ ఛైర్మన్ జూటూరు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీఐ రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరిసా 112వ జయంతి వేడుకల్లో మదర్ థెరిసా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ జూటూరు విజయ్‌కుమార్ కమలాపురం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం, జన్మదిన కార్యక్రమం చేపట్టడం జరిగింది. రెడ్ క్రాస్ ప్రతినిధులు విజయభాస్కర్, సుధాకర్, సిబ్బంది, మదర్ థెరిసా సేవా సమితి ట్రస్ట్ సభ్యులు విల్సన్, శ్రీకాంత్‌రెడ్డి, నవీన్‌లు పాల్గొన్నారు.

వాటర్‌ప్రూపింగ్ సిస్టాలపై పరిశోధనలు చేయాలి

కురబలకోట, ఆగస్టు 26 ప్రభాతవార్త :

వాటర్‌ప్రూపింగ్, కాంక్రీట్ నిర్మాణాల వైఫల్యా లపై పరిశోదనలు నిర్వహించాలని గెస్ట్ లెక్చరర్ బెంగుళూరుకుచెందిన పోస్రోకెమికల్ కంపెనీకి చెందిన నేషనల్ మేనేజర్ మోహన్‌కుమార్ అన్నారు. శుక్ర వా రం మిట్స్‌లో వాటర్‌ప్రూపింగ్, కాంక్రీట్ నిర్మాణాల మరమ్మత్తుల్లో తాజా పోక డలపై గెస్టు లెక్చరర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీ వల కాలంలో దిగువగ్రేడ్ వాటర్‌ప్రూపింగ్ సిస్టాలలో వైఫల్యాలను నివారించడా నికి ఖరీదైన పనులు చేపట్టడానికి అధిక పనితీరు, నమ్మకమైన వాటర్‌ప్రూప్ పరి ష్కారాలను కొనుగొనడానికి విద్యార్థులు, లెక్చరర్లు నూతన ఆవిష్కరణలు దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ట్రైనర్ అనీషా, సివిల్ విభాగాదిపతి డాక్టర్ దీపాంకర్‌రాయ్ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

కురబలకోట, ఆగస్టు 26 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవల ను సకాలంలో అందించాలని అన్నమయ్య జిల్లా డిఎం హెచ్‌ఓ డాక్టర్ కొండయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఎంపిపి దస్త గిరిసాబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కాన్పుల గది, మం దుల నిల్వల గదులను మరమ్మత్తులను త్వరగా చేపట్టాలని కోరారు. అంటు రోగాల నివారణ పట్ల తమవంతు సహాయ సహకారాలు అందించాలని వైద్యాధిక రులు శ్రీధర్ కోరారు. ఆసుపత్రిలో సమావేశపు మందిరం నిర్మించాలని కమిటీ సభ్యులను కోరారు. సమావేశంలో సభ్యులు, వైద్యసిబ్బంది అందిస్తున్న ఆరోగ్య సేవలను కొనియాడారు. అనంతరం డిఎంహెచ్‌ఓ ఆసుపత్రి రికార్డులు, మందుల నిర్వహనగది, రక్తపరీక్షల గదులను పరిశీలించారు. ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య ను పెంచాలని సిబ్బందిని ఆదేశిం చారు. ఈ సమావేశంలో జడ్పిటిసి జ్యోతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బి.చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ సుజాత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బిటి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా సుధాకర్‌రెడ్డి

మదనపల్లెక్రైం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

ప్రభుత్వ బిటి కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డిని ప్రభుత్వం నియమిస్తూ ఆదేశాలు జారీచేసింది. ఏపి కమీషనర్ ఆఫ్ కళాశాల ఎడ్యుకేషన్ అధికారికంగా ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. ఈ కళాశాలను ప్రభుత్వం స్వాధీన పరుచుకొన్న తరువాత మొదటి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపడు తున్న ట్లు ఆయన పేర్కొన్నారు. ఫుల్ అడిషన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా ఈయనను నియమిం చినట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే ఆరోపణలు

మదనపల్లె, ఆగస్టు 26 ప్రభాతవార్త :

రాజకీయం ఎదుగుదలను ఓర్వలేకనే కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నా రని సర్పంచ్ భర్త, వైసిపి నాయకులు పి.జనార్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్ర వారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మొలకలచెరువు మండల నాయిని చెర్వుపల్లె పంచాయితీలో గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న తనపై పనిగట్టి ఆరో పణలు చేస్తున్నారన్నారు. తనపై అన్నా చెళ్ళెలైన ప్రసాద్‌బాబు, రేణుకలు తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. జేఎన్‌టియు లైబ్రరీయన్‌గా పనిచేస్తున్న సునీతతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

సేవకు ప్రతిరూపం.. మధర్ థెరిసా

జమ్మలమడుగు, ఆగస్టు 26, ప్రభాతవార్త

సేవకు ప్రతిరూపం మధర్ థెరిసా అని సమ సమాజ సమితి గౌరవ అధ్యక్షులు కె.దేవదానం వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట స్వామి పేర్కొన్నారు. మదర్ థెరిసా 113వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జమ్మల మ డుగు పట్టణంలోని టౌన్ చర్చికి ఎదురుగా ఉన్న మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సమసమాజ సమితి ప్రెసిడెంట్ ప్రకాశం, ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి పట్నం ఆల్‌ఫ్రెడ్, కోశాధికారి శ్రీనివాసులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు శ్రీను, ఐయూ ఎంఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కొట్టాల మహబూ బ్‌బాషా పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

– మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

జమ్మలమడుగు, ఆగస్టు 26, ప్రభాతవార్త

స్థానిక జమ్మలమడుగు మండలం పెద్ద దానవు లపాడు గ్రామంలో నివసిస్తున్న మేసా విల్సన్ (45) అనే వ్యక్తి అనారోగ్యం బాగా లేక చనిపోవడంతో ఆ గ్రామ వార్డు వాలంటీర్ కిరణ్ మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మ ణ్‌రావును సంప్రదించగా వారు వెంటనే అక్కడికి చేరుకొని జమ్మలమడుగు మండలం దానవులపాడు గ్రామంలో సంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మల్లికార్జున, ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ కామనూరు శివసాయినాథ్, సుబ్బయ్య, తిరుపాల్, దానవులపాడు గ్రామ వార్డు వాలంటీర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

6న సదస్సును జయప్రదం చేయండి

– ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.ఎం.ఓబులేసు

కడప వైద్య విభాగం, ఆగస్టు 26, ప్రభాతవార్త:

సెప్టెంబరు 6వ తేదీ నిరుద్యోగ సమస్య పరిష్కార మార్గాలు అనే అంశం పై ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నగర కమిటీలు నిర్వహించే సదస్సుకు ముఖ్య అతిథిగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.సూర్యా రావు హాజరవుతున్నారని ఎస్ఎఫ్ఐ మా జీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డీఎం ఓబులేసు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం ఆర్.నాయక్ తెలిపారు. స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో సదస్సు కరప త్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి 8 సంవత్సరాల కాలం పాటు కాలయాపన చేస్తున్నారని ఆయన మం డిపడ్డారు. రాష్ట్ర విభజన చట్టంలోని పొందుపరిచిన కడప జిల్లా ఉక్కు పరిశ్రమకు తక్షణమే నిదులు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలను యుద్ధప్రాతిపదికన ప్రారంభం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు స్టీఫెన్, నగర కార్యదర్శి షాకీర్, నాయకులు శివ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పవన్‌కల్యాణ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : డీవైఎఫ్ఐ

కడప వైద్య విభాగం, ఆగస్టు 26, ప్రభాతవార్త

జిల్లాలో ప్రైవేటు పాఠశాలలో పని చేస్తున్న అధ్యాపకులకు కనీస వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని టెట్ నిబం ధన తొలగించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ తెలిపారు. కడపలో ఆర్జేడీ వెంకటకృష్ణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వందల ప్రైవేటు పాఠశాలు నడుస్తున్నాయని అందులో వేల కొద్ది ఉపాధ్యాయులు పని చేస్తున్నా రన్నారు. కానీ వారికి ఉద్యోగ భద్రత యాజమాన్యాలు కల్పించడం లేదన్నారు. చాలీచాలనీ వేతనాలతో కుటుంబాన్ని పోషించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలా వరకు స్కూల్స్‌లో పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ఇవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలో పనిచేసే వారికి టెట్ నిబంధన తప్పనిసరి చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి షాకీర్, నాయకులు రహంతుల్లా పాల్గొన్నారు.

కుప్పంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధ్వంసం హేయం

– టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్

కడప వైద్య విభాగం, ఆగస్టు 26, ప్రభాతవార్త

మాజీ సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా వైకాపా శ్రేణులు గర్షణకు దిగడం దుర్మార్గమన్నారు. పేదలకు ఉచి తంగా అన్నం పెట్టే అన్నా క్యాంటీన్ల ఏర్పాటు అడ్డుకోవడం తగదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. శుక్రవారం హరిటవర్స్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కుప్పం చరిత్రలో గురువారం చీకటి రోజని అన్నం పెట్టే అన్నా క్యాంటీన్‌ను ధ్వంసం చేయడం నీచం, పజాస్వామ్య నిరసనలు, శాంతియుతంగా ఉండాలే కానీ ప్రతి పక్షాలపై దాడులు, కక్షపూరిత చర్యలు సరైన విధానం కాదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎంపీ సురేష్, టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు యాటగిరి రామ్‌ప్రసాద్, టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గన్నేపాటి మల్లేష్, 5, 6 డివిజన్ల ఇన్‌ఛార్జి సాయి, సజ్జా, నేతలు సుబ్బాచారి, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంతో రాణించగలరు

విశ్రాంత డిఎస్‌పి శ్రీధర్

మదనపల్లెక్రైం, ఆగస్టు 26 ప్రభాతవార్త :

వ్యక్తిత్వ వికాసంతో ఏ వృత్తిలోనైనా రాణించగలరని విశ్రాంత డిఎస్‌పి శ్రీధర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వన్ టౌన్ సర్కిల్ కార్యాలయంలో మహిళా పోలీసులకు వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఎస్‌పి మాట్లాడుతూ వృత్తిపట్ల క్రమశిక్షణ, ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉన్న వారు ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ ఈదూర్‌బాషా, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు రూపాయకే వైద్య సేవలందించిన డా॥ విష్ణువర్ధన్‌రెడ్డి

డా॥ విష్ణువర్ధన్ రెడ్డి సేవలను అభినందించిన పెంచలయ్య స్వామి

బద్వేలు అర్బన్, ఆగష్టు 26 ప్రభాతవార్త :

ప్రపంచ వ్యాప్తంగా విజృంభించిన కరోనా మహమ్మారి సమయంలో పేద, మధ్య తరగతి ప్రజలకు నిరంతరాయంగా వైద్య సేవలం దించిన నిర్వాణ హాస్పిటల్ డా॥ ముడమాల విష్ణువర్ధన్ రెడ్డి సేవలు చాలా సంతోషకరం అని వల్లెరవారి పల్లె లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ పూజారి పెంచలయ్య స్వామి అన

డెంగ్యూ, మలేరియా జ్వరాలపై ప్రత్యేక చర్యలు

– జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కొండయ్య

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 27, ప్రభాతవార్త:

జిల్లాలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కొండయ్య పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లె లోని హనుమాన్ గుండు ప్రాంతంలో డెంగ్యూతో ఆరు నెలల బాలుడు మృతి చెందాడు. అదే ప్రాంతంలో నాలుగు సంవత్సరాల ఇద్దరు పిల్లలు డెంగ్యూ జ్వరాలతో తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయంపై ఆయన శనివారం మృతి చెందిన బాలుడు ప్రాంతానికి వెళ్లి ఉచిత వైద్య శిబిరాల నిర్వహించారు. ఈ శిబిరంలో చుట్టుపక్కల ప్రాంతాల వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం మృతి చెందిన బాలుడి ఇంటి సమీపంలో ఉన్న మురికి గుంతలను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో వరప్రసాద్, తహసీల్దారు నాగప్రసన్నలక్ష్మి, జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్, జిల్లా ఆరోగ్య ప్రోగ్రాం ఆఫీసర్లు డా.రియాజ్‌బేగ్, విష్ణువర్ధన్‌రెడ్డి, శివ, ఎంపీహెచ్ ఈవో దేవదానం, సూపర్‌వైజర్లు మణి, సురేందర్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ సుదర్శన్‌రెడ్డి, వీఆర్వో శంకరయ్య, ఏఎన్‌ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం

విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

బద్వేలు అర్బన్, ఆగస్టు 27 ప్రభాతవార్త :

పట్టణంలోని నెల్లూరు రోడ్ లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం చివరి శనివారం దేవాదాయ శాఖ ఈవో, ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులు రమేష్ శర్మ మంత్రోచ్చరణల మధ్య శ్రీవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని శాస్రోక్తంగా నిర్వహించారు. పలువురు భక్తాదులందరూ స్వామివారి కళ్యాణ మహోత్సవం తిలకించి కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులు అన్న ప్రసాదం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు వర్దిరెడ్డి శివారెడ్డి, చిన్ని చెంచురత్నం, ఆలయ సిబ్బంది రాజు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

ఎండీవో విజయారావు

ఓబులవారిపల్లె, ఆగస్టు 27, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు ప్రజలకు అందేలా చూడాలని అధికారులు, సిబ్బందితో శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎండీవో విజయారావు సమావేశమై స్పందన తదితర ప్రభుత్వ పథకాలపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ పనులు యుద్ధప్రాతిపదికన జరిపించాలని, సర్వేసులు, జగనన్న తోడు, ఈశ్రామ్ రిజిస్ట్రేషన్లు, ఎనర్జీ మీటర్ల ద్వారా ఆధార్ సీడింగ్, ఓటర్‌కార్డుకు ఆధార్ అనుసంధానం, అటెండెన్స్, గడప గడపకు మన ప్రభుత్వం, వివిధ పథకాల అక్‌నాలెడ్జ్‌మెంట్, మధ్యాహ్న భోజనం తనిఖీ, పాఠశాలలో టాయిలెట్ల పనితీరు, కాన్‌సిస్టెంట్ రీతెం యాప్ తనిఖీలు, తదితర ప్రభుత్వ పథకాలపైన ప్రజా సమస్యలపై అధికారులు స్పందించి ఎప్పటికప్పుడు నివేదికలు అధికారులకు తెలపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామ సచివాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

– ఏవో నాగమణి

రామాపురం, ఆగస్టు 27ప్రభాతవార్త:

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంట నమోదును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగమణి అన్నారు. మండలంలోని రాచపల్లి, సరస్వతి పల్లి గ్రామాలలో శనివారం పంట నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించి పంట నమోదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రతి రైతు తాము చేసిన పంటలను తప్పకుండా రైతు భరోసా కేంద్రాలలో ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విలేజ్ అసిస్టెంట్ మురళీధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

గాలివీడు, ఆగస్టు 27ప్రభాతవార్త:

వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేయు వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరి అని లక్కిరెడ్డిపల్లి సిపిఐ వరప్రసాద్ పేర్కొన్నారు. శనివారం గాలివీడు పోలీసుస్టేషన్‌లో వినాయక చవితి నిర్వహణపై మండల స్థాయి ప్రజాప్రతినిధులు, ప్రజలతో పీస్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలలో మైకు ఏర్పాటు చేస్తే పోలీసుల అనుమతులు పొంది ట్రెజరీలో చలానా చెల్లించాలన్నారు. వినాయక చవితి సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఉత్సవ కమిటీలను హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు వినాయక చవితి వేడుకలను నిర్వహించుకుని పోలీసు అధికారులకు సహకరించాలన్నారు. ఈ ఏడు వినాయక విగ్రహాలను వెలిగల్లు ప్రాజెక్టులో నిమజ్జనం నిషేదించామని ఏ ప్రాంతం వారు ఆయా ప్రాంతాల్లోని వినాయక విగ్రహాలను నిమ్మజనం నిర్వహించుకోవాలని డిఈఈ జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్‌ఐ చిన్నపెద్దయ్య, స్థానిక మైనార్టీ నాయకులు ఖాదర్ మొహిద్దీన్, మాజీ ఎంపిటిసి చిన్నారెడ్డి, మండల ప్రజలు సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నరసారెడ్డి, విశ్వనాథరెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ జన్మదినం సందర్భంగా చిత్తా బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 27ప్రభాతవార్త:

కడప జిల్లా పార్లమెంటరీ సభ్యులు వైఎస్. అవినాష్‌రెడ్డి 38వ జన్మదినం సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి కేక్ కట్ చేసి ప్రారంభించారు. రంగసముద్రం పంచాయతీలోని ఒకటవ సచివాలయం వద్ద నిర్వహిస్తున్న ఎంపిఎఫ్ క్యాంటిన్‌లో రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్ పర్సన్ చిత్తా విజయ్‌ప్రతాప్ రెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, యువ నాయకులు గిరి ప్రణీత్‌రెడ్డి, 700 మందికి మాంసాహార భోజనాన్ని అవినాష్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచేసిన శాసన మండలి సభ్యులు డి.సి. గోవిందరెడ్డి మొదటగా బ్లెస్డ్ బ్రయాన్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత షుగర్ టెస్ట్ క్యాంప్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ వైఎస్. అవినాష్‌రెడ్డి వేడుకలను నిర్వహిస్తున్న చిత్తా బ్రదర్స్‌ను అభినందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపిపి సి.బాషా, ఎంపిటిసి రమణ, కోళప్పన్ అల్లా, వైస్ ఎంపిపి రాజశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, తులసి సురేస్, రఫీ, రవి, రాజు పాల్గొన్నారు.

ఆర్‌బీకేలు తనిఖీ

దువ్వూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:

మండలంలోని రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కియోస్కియార్ పరికరాన్ని ఆయన తనిఖీ చేశారు. ఇందులో వివిధ యాప్‌ల అంశాలు ఉంటాయని వీటి ద్వారా రైతులకు వివరిస్తామన్నారు. రైతులు ఈ పంట నమోదు చేయించుకోవాలని ప్రస్తుతం గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆర్‌బీకేలలో ఎరువుల నిల్వలు ఉన్నాయని, యూరియా, కాంప్లెక్స్ ఎరువులు ఉన్నాయని 2, 3 రోజుల్లో డీఏపీ కూడా వస్తుందన్నారు. ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, ఎటువంటి కొరత లేదన్నారు. రైతులు ప్రధానమంత్రి కిసాన్ నిధికి గాను ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. వీఏవోలు చరణ్, సమిత పాల్గొన్నారు.

ఐకానిక్ వారోత్సవాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలు

పులివెందుల రూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :

యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) ఆధ్వర్యంలో భారత అణుశక్తి ఐకానిక్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు శనివారం బహుమతులతో కూడిన పురస్కారాలను అందించారు. ఆజాదికాఅమృత్ మహోత్సవం, ఐకానిక్ వారోత్సవాల సందర్భంగా యూసీఐఎల్ ఆధ్వర్యంలో అణుశక్తిపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ అణుశక్తి రాబోవు కాలంలో ప్రధాన వనరుగా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, పారిశ్రామిక రంగంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం వివిధ పాఠశాలల్లో నిర్వహించిన డ్రాయింగ్, క్విజ్, వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు యూసీఐఎల్ జీఎం యం.యస్.రావు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో యూసీఐఎల్ జీఎం ఎం.యస్.రావు, డీఈఎం సుమన్‌సర్కార్, వేముల మండల వైఎస్‌ఆర్‌సీపీ పరిశీలకుడు వేల్పుల రామలింగారెడ్డి, చీఫ్ సూపరింటెండెంట్ కోటేశ్వరరావు, అడిషనల్ సూపరింటెండెంట్ వెంకట రాజేష్, సీఎస్‌ఆర్ నోడల్ అధికారి డాక్టర్ నవీన్‌కుమార్‌ఎడ్డి, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ సర్పంచులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, స్కూల్ హెడ్ మాస్టర్లు, యూసీఐఎల్ అధికారులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

వేంపల్లె, ఆగస్టు 27, ప్రభాతవార్త :

రక్తదానం ప్రాణదానంతో సమానం అని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి అన్నారు. వేంపల్లెలోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని యూత్ రెడ్‌క్రాస్ కన్వీనరు డాక్టర్ సుధాకర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక వ్యక్తి రక్తదారం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడినట్లు అవుతుందన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మన కళాశాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని, ఆయన పుట్టినరోజు సంద్భంగా రక్తదానం చేసినట్లు తెలిపారు. ఏపీఐఐసి డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు రక్తదాన సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం శుభప్రదమన్నారు. వేంపల్లె సర్పంచి శ్రీనివాసులు మాట్లాడారు. వేంపల్లె యూత్ లీడర్ రవిశంకర్‌గౌడ్ 20 కిలోల కేక్‌ను కట్ చేయించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు అధ్యక్షత వహించారు. పీఆర్వో డాక్టర్ బాలనారాయణ, ఏపీఎండీసీ డైరెక్టరు సల్మా, ఎంపీపీ గాయత్రి, ఎంపీటీసీ భారతి, వైస్ ఎంపీపీ బాబాషరీఫ్, హజ్ కమిటి డైరెక్టరు మునీర్, ఎంపీటీసీ ఖాన్, వార్డు మెంబరు నరసింహాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులపై నిరాధారమైన ఆరోపణలు సరికాదు

జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్‌కుమార్

రాజంపేట అర్బన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

రెవెన్యూ అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అడ్‌హక్ కమిటి కన్వీనర్, పుల ్లంపేట తహశిల్దారు చంద్రశేఖర్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎన్‌జిఒ హోంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ ఛానల్స్ ద్వారా సామాజిక మాధ్యమాల్లో రెవెన్యూ అధికారులను మానసికంగా క్షోభకు గురిచేసేలా కథనాలు ప్రచురించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. రెవెన్యూ, మీడియా ప్రజలకు సేవ చేసేవారని పేర్కొన్నారు. రెవెన్యూ ఉద్యోగులు ఎంతో ఒత్తిడితో ప్రస్తుతం చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో చేయని తప్పుకు క్షోభకు గురికావడం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు.సమావే శంలో రాజంపేట అధ్యక్షుడు శ్రీధర్, సహకార్యదర్శి

116 మద్యం సీసాలు స్వాధీనం - ఇరువురు అరెస్ట్

రైల్వేకోడూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలం లోని గాంధీనగర్ సమీపంలో షేక్ మస్తాన్, షకీల వద్ద నుండి 116 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని వారిరువురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ–2 హేమాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా అక్రమ మద్యాన్ని కలిగి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరుకు ఆధార్ అనుసంధానం పూర్తి చేస్తాం

సంబేపల్లి, ఆగస్టు 27ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా ఓటర్‌కు ఆధార్ అనుసంధానం త్వరలో పూర్తి చేస్తామని తహశీల్దార్ మహేశ్వరిబాయ్ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 27,751 మంది ఓటర్లు ఉండగా ఇప్పటికీ 10,317 ఓటర్లకు ఆధార్ అనుసంధానం చేసినట్లు తెలియజేశారు. ఇంకా 17434 మంది ఓటర్లకు త్వరలో 100 శాతం చేస్తామన్నారు. విఆర్వోలు గ్రామాల వారీగా ఈక్రాప్ ద్వారా పంటల నమోదు త్వరలో చేపడుతున్నట్లు తెలియజేశారు. పంట సాగుచేసిన ప్రతి పొలం పరిశీలించి నమోదు చేపడతామన్నారు. ఇందుకు రైతులు సహకరించాలన్నారు.

రైలుకింద పడి యువకుడు బలి

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని పాతబజారుకు చెందిన నరసింహకార్తీక్(32) అనే యువకుడు శనివారం తెల్లవారుజామున క్రికెట్ బెట్టింగ్‌లో ఆర్థికంగా నష్టపోయిన నేపథ్యంలో మనస్థాపం చెంది మారావారిపల్లె రైల్వేవంతెనపై మృతిచెందినట్లు రైల్వేకోడూరు రైల్వే పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా క్రికెట్ బెట్టింగ్‌లకు ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయని, ఈ సందర్భంలో రైల్వేకోడూరు పాతబజారుకు చెందిన కార్తీక్ అనే యువకుడు ఇంటిలోని తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపం చెంది రైలుకింద పడి మృతిచెందినట్లు సమీప బంధువులు తెలిపారు. రైల్వేకోడూరు పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా క్రికెట్ బెట్టింగ్‌లు జరుగుతున్నాయని, వీటిపై సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని పట్టణంలో పలు విమర్శలు ఉన్నాయని, మృతుని బంధువులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. తమ బిడ్డలాగా మరో కుటుంబంలో ఇటువంటి విషాదకర సంఘటన జరగకూడదని మృతిచెందిన యువకుడి బంధువులు ఆవేదన వెలిబుచ్చారు.

వ్యవసాయ పంట గుర్తింపు వేగవంతం

బద్వేలు రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త :

మండల పరిధిలోని పలు గ్రామ పొలాల్లో రైతులను సమీక్షించి వ్యవసాయ పంట గుర్తింపుపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం అనంతరాజపురం (లక్ష్మీపాళెం) గ్రామంలో, అగ్రహారం గ్రామంలో శనివారం వ్యవసాయ అధికారి చంద్రమోహన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్యతో కలిసి వరి పంట సాగుచేసిన రైతులకు వ్యవసాయ పంట గుర్తింపు నమూనాను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలు సాగుచేసిన రైతులు తప్పకుండా ఇ-క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో విఆర్వో నాగేంద్ర, మహతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వినాయక చవితికి ముస్తాబవుతున్న పందిర్లు

బద్వేలు రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త :

మండల పరిధిలో పలుచోట్ల వినాయక చవితి ఉత్సవాలకు పందిర్లను సిద్ధం చేస్తున్నారు. కోవిడ్ కారణంగా గత 2 సంవత్సరాలుగా బహిరంగ వినాయక ఉత్సవాలకు ప్రజలు దూరంగా ఉన్నప్పటికీ ఇప్పుడు వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుపుకునేందుకు ముందస్తుగా వినాయక చవితికి పందిర్లను ముస్తాబు చేయడంలో నిమగ్నమయ్యారు. ప్రధానమైన చోట్ల లంబోదరుడి విగ్రహాలు, మట్టితో తయారుచేసిన విగ్రహాలు పట్టణంలో దాదాపు 200కుపైగా వినాయక స్వామి విగ్రహాలు ఏర్పాటు చేయబోతున్నట్లు సమాచారం. ఎట్టకేవలకు వినాయక చవితి పండుగను కుల, మతాలకు అతీతంగా వైభవంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో వినాయక చవితి పందిర్లు ముస్తాబవుతున్నాయి.

ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యుల సేవలు సంతోషకరం

3 సంవత్సరాలలో అమ్మవారిశాల అభివృద్ధికి కృషి

కమిటీ సభ్యులను సత్కరించిన పిఎన్‌ఆర్ ఫౌండేషన్

బద్వేలు అర్బన్, ఆగస్టు 27 ప్రభాతవార్త :

ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ అధ్యక్షులు కె.వి.సుబ్బారావు గత 3 సంవత్సరాలుగా అమ్మవారిశాల కమిటీ అధ్యక్షులుగా ఉంటూ వారి కమిటీ సభ్యులు మరియు పలువురు దాతల సహాయ సహకారాలతో గతంలో ఎన్నడూ లేని విధంగా అమ్మవారిశాల అభివృద్ధికి కృషి చేసి ఆర్యవైశ్యుల మన్ననలు పొందారని పెసల నాగరాజా ఫౌండేషన్ నిర్వాహకులు నాగరాజా అన్నారు. శనివారం పిఎన్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దవటం రోడ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాతో సత్కరించారు. అనంతరం పెసల నాగరాజా మాట్లాడుతూ 2019 ఆగష్టులో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులుగా గెలుపొందిన కె.వి.సుబ్బారావు తమ కమిటీని ఎన్నుకొని 3 సంవత్సరాల కాలంలో అమ్మవారిశాల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తూ పట్టణంలోని పేద ఆర్యవైశ్యులకు వడ్డీలేని రుణాలు అందజేస్తూ కరోనా మహమ్మారి సమయంలో విశిష్ట సేవలందించారని, వారి సేవలను గుర్తించి బద్వేలు పట్టణ ఆర్యవైశ్యులు మరో సంవత్సరం పాటు వారిని అధ్యక్షులుగా కొనసాగే విధంగా జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం చేయడం సంతోషకరం అన్నారు. శనివారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజా, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్లు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలు వైభవ్ ప్రసాద్, సగళా సురేష్ బాబులను పెసల నాగరాజా ప్రత్యేకంగా ఆహ్వానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎన్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఓలేటి సురేంద్ర కుమార్, మేధాహళ్ళ భార్గవ్, ఆలయ పూజారి వీరేశాచార్యులు, మేనేజర్ మాదపూరు వెంకట రమణతో పాటు పలువురు పాల్గొన్నారు.

అన్నమాచార్య విద్యార్థులకు రోబట్ ఆటోమిషన్‌పై అవగాహన సదస్సు

ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో సంచార వాహనం రాక

రాజంపేట అర్బన్, ఆగస్టు 27 ప్రభాతవార్త

స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, యురోపియన్ సెంటర్ ఫర్ మెకట్రానిక్స్ జర్మనీ ఇనిస్టిట్యూట్ మధ్య జరిగిన ఒప్పందం మేరకు శనివారం పెస్టో కంపెని ఇక్కడకు సంచార సాంకేతిక ప్రదర్శన వాహనాన్ని పంపించారు. ఈ వాహనంలో అన్నిరకాలైన ఇండస్ట్రీ ఆటోమిషన్‌కు సంబంధించిన పరికరాలను అమర్చారు. పెస్టో కంపెని ఇంజనీర్లు అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ట్రిపుల్ ఇఇఇ, మెకానికల్, ఇసిఇ విభాగాలకు చెందిన విద్యార్థులకు ప్రాక్టికల్స్‌గా రోబట్ అండ్ ఆటోమిషన్‌పై సంచార వాహనంలో అమర్చిన పరికరాల గురించి కంపెని ఇంజనీర్ మనోహర్ వివరించారు. కంప్రెస్ట్ ఎయిర్ ద్వారా మిషన్‌లు వాటంతట అవే నడిపేందుకు వాడే టెక్నాలజిని సాఫ్ట్‌వేర్ గురించి వివరించారు. ఈ ఆటోమిషన్‌సిస్టమ్ వల్ల పరిశ్రమలలో అతితక్కువ ఉద్యోగులతో ఎక్కువ నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయవచ్చునన్నారు. ఈ ఆటోమిషన్ సెక్షన్ వల్ల విద్యార్థులకు పరిశ్రమలలో ఉపాది అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటిఎస్ వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించండి

గాలివీడు, ఆగస్టు 27ప్రభాతవార్త:

ప్రస్తుత సీతాకాలంనందున ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ స్రవంతిరెడ్డి పేర్కొన్నారు. శనివారం గుండ్ల చెరువు సచివాలయ ప్రాంగణంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గ్రామానికి చెందిన మహిళకు జ్వరం రావడంతో కడప రిమ్స్ నందు వైద్య చికిత్సలు పొందగా ఆమెకు డెంగు జ్వరం ఉన్నట్లు నిర్ధారణ కావడంతో గ్రామంలో జ్వరాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ దేవేంద్రారెడ్డి, భాస్కర్, ఆరోగ్య సిబ్బంది అరుణకుమారి, రమణయ్య, ఆశా వర్కర్లు, శివరాణి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల నోటికాడి కూడు తీసేయడం దుర్మార్గం

సంబేపల్లి, ఆగస్టు 27ప్రభాతవార్త:

పేదల నోటికాడ కూడు తీసేయడం దుర్మార్గమని ప్రతిపక్ష నేత పర్యటన అడ్డుకోవడం ప్రజా స్వామ్యానికే మాయని మచ్చని తెలుగు యువత సంబేపల్లి మండల అధ్యక్షుడు హరి పేర్కొన్నారు. శనివారం సంబేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కుల, మత పార్టీలకతీతంగా పేదలందరూ అన్నా క్యాంటిన్‌లో భోజనం చేయవచ్చు అనే సదుద్దేశంతో అన్న క్యాంటిన్ ప్రారంభిస్తుంటే వైసిపి నాయకులు అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. ఇప్పటికే ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజల్లో స్థానం కోల్పోయిన వైసిపి ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదన్నారు.కార్యక్రమంలో తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి బలిశెట్టి రాజేష్, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రంసాయి, రాయచోటి తెలుగు యువత కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, అర్షద్, మధు, హరి, భద్రి, మహేష్, ధను, సాయి, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత పెనుబాల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో

మెగా రక్తదాన శిబిరం, పేదలకు మందులు, బట్టలు పంపిణీ

కడప కార్పొరేషన్, ఆగస్టు 27, ప్రభాతవార్త:

ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి కడప పార్లమెంటు నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని కడప మేయర్ సురేష్‌బాబు, ఆర్టీసీ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, వైసీపీ యువ నాయకులు అహ్మద్ బాషాలు అన్నారు. అలాగే వైసీపీ నాయకులు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత పెనుబాల విజయ్‌కుమార్ పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. వారి సేవలను ప్రశంసించారు. శనివారం కడప నగరంలోని మాసాపేట నిర్మలా కాన్వెంట్ హైస్కూలు నందు కడప పార్లమెంటు సభ్యులు వై.ఎస్.అవినాష్‌రెడ్డి జన్మదిన సందర్భంగా వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు పెనుబాల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. పేదలకు మందులు, బట్టలు పంపిణీ చేశారు. అనంతరం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ అన్ని వర్గాలకు మేలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అఫ్జల్‌ఖాన్, కిరణ్, చర్చీ సభ్యులు, సిస్టర్లు, రిమ్స్ వైద్యులు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల మందు తప్పనిసరి

– సహాయ సంచాలకులు డా॥ రమణా రెడ్డి

బ్రహ్మంగారి మఠం, ఆగస్టు 27 ప్రభాతవార్త :

ప్రస్తుత వర్షా కాల సీజన్‌లో జీవాలకు నట్టల మందు త్రాపించడం తప్పనిసరి అని జిల్లా పశు సంవర్ధక సహాయ సంచాలకులు డా॥ రమణా రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పెద్దిరాజుపల్లె గ్రామంలో పలువురు రైతులకు చెందిన జీవాలకు నట్టల మందు త్రాపించడం జరిగింది. అనంతరం డా॥ రమణా రెడ్డి మాట్లాడుతూ వర్షాలకు మేకలకు, గొర్రెలకు ఎప్పటికప్పుడు జీవాల యజమానులు జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు ప్రబలే అవకాశం ఉండదన్నారు. వీరితో పాటు పలుగురాళ్ళపల్లె పశు వైద్యాధికారి శిరీష, బి.మఠం ఇన్‌ఛార్జ్ పశు వైద్యాధికారి నిత్యానంద, గోపాలమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

ఓబులవారిపల్లె, ఆగస్టు 27, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం కిసాన్ పథకానికి అర్హులైన రైతులందరూ దగ్గరలోని సీఎస్‌ఈ లేదా మీ సేవా కేంద్రంలో పీఎం కిసాన్ గవర్నమెంట్ ఇన్ వెబ్‌సైట్‌లో ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీరాములు రైతులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ లోగా రైతులు ఈకేవైసీ చేయించుకొని కిసాన్ 12వ విడత నగదుకు అర్హత పొందితే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రభుత్వ పథకాలు తమ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో చెన్నరాజుపోడు గ్రామానికి చెందిన రైతులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదును పరిశీలించిన డిఏవో

చిన్నమండెం, ఆగస్టు 27ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపల్లె, దేవగుడిపల్లె గ్రామాల్లో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన వివిధ రకాల పంటల, పంట నమోదు కార్యక్రమాన్ని శనివారం జిల్లా వ్యవసాయాధికారి మహేశ్వరమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఏవో మాట్లాడుతూ ప్రతి రైతు సాగు చేసిన పంటను తప్పక నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రతి రైతు తాము వేసిన పంటలను తప్పకుండా రైతు భరోసా కేంద్రాలలో ఈకెవైసి నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆమె కోరారు.రశీదు కూడా అడిగి తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో మండల వైకాపా నాయకుడు దేవనాథ రెడ్డి, ఏవో గీత వ్యవసాయ సిబ్బంది, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందించడమే జీవిత లక్ష్యం

జనసేన జిల్లా ప్రధాన కమిటీ సభ్యులు కె.వెంకటేష్

కడప,ఆగస్టు 26 ప్రభాతవార్త;

నియోజక వర్గంలోని ప్రజలందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందించడమే తమ జీవిత ప్రధాన లక్ష్యం అని జనసేన పార్టీ జిల్లా కార్య క్రమాల నిర్వాహణా కమిటీ ప్రధాన సభ్యులు కోటపాటి వెంకటేష్ అన్నారు, అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాన్ నాకు ఇటు వంటి గురుతర భాధ్యతను ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ విషయంలో నాకు సహకరించిన ఆ పార్టీకి చెందిన పెద్దలు నాదెండ్ల మనోహర్, శివ శ్రీనివాస్, బాబు, ఈశ్వర్‌రెడ్డి, లకు హృదయ పూర్వక అభివందనాలను తెలిపారు. అదే విధంగా అకుంటిత దీక్షతో పార్టీ ఆశయాలను ప్రజల వద్దకు తీసు కెళ్లి, క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి అహర్ ్నిలు శ్రమిస్తానన్నారు,ఇప్పటికే బద్వేలు నియోజక వర్గంలోని పలు గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను గుర్తిస్తున్నామన్నారు. రానున్న కాలంలో మిత్రులతో కలిసి బద్వేలు నియోజక వర్గంలోని ప్రతి గ్రామాల ప్రజలను కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు, నరసింహ, సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

దాతల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల రూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :

దాతలు అందించే సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల నియోజకవర్గ వైఎస్ ఆర్‌సీపీ ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని ఎస్సీ హాస్టల్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్‌గోటూరు చిన్నప్ప తన సొంత డబ్బులతో వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైఎస్ భాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా ప్లాంటును శనివారం ప్రారంభింపచేశారు. ఈ సందర్భంగా వైఎస్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నప్ప ఇక్కడ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయించడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకట సుబ్బయ్య, హాస్టల్ వార్డన్లు, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.